విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:311 | శుక్రవారం జూన్ 12, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

సోదాల్లో రూ.కోట్లు గుర్తింపు..
భార్య కుట్టుమిషన్ ఆదాయమట!

- రూ.11 కోట్ల ఆస్తులు.. భార్య కుట్టుమిషన్ ఆదాయమట!
- లోకాయుక్త సోదాల్లో కోట్ల ఆస్తుల వెలుగు
- అధికారికి షాక్.. అక్రమ ఆస్తుల గుర్తింపు
- కుట్టుమిషన్‌తో కోట్ల సంపాదన?
- రూ.10.83 కోట్ల ఆస్తులపై విచారణ
- భార్య సంపాదనతోనే ఆస్తులంటూ వివరణ
- సోదాల్లో భారీ ఆస్తుల బట్టబయలు
- కోట్ల ఆస్తులు.. విచిత్ర సమాధానంతో అధికారుల ఆశ్చర్యం

2లో

వారు గృహిణులు మాత్రమే కాదు..
జాతి నిర్మాతలు: సుప్రీంకోర్టు

- గృహిణులు జాతి నిర్మాతలు: సుప్రీంకోర్టు
- మహిళల శ్రమ వెలకట్టలేనిది
- గృహిణి పనుల విలువ రూ.30 వేలకుపైగా
- ఇంటి పనులు దంపతులిద్దరి బాధ్యత
- పెళ్లితో మహిళ గుర్తింపు ముగియదు
- గృహిణులకు తగిన గుర్తింపు అవసరం

2లో

చురుగ్గా 'నైరుతి'..
ఏపీలో పలు జిల్లాలకు వర్షసూచన

విశాఖపట్నం: నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఏపీ, తెలంగాణ, కర్ణాటకలోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు విశాఖపట్నం వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న రెండు మూడు రోజుల్లో మిగిలిన ప్రాంతాల విస్తరణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వెల్లడించింది.

పేజ 2లో ▶

నౌకపై దాడి ఘటన..
మృతుల్లో విశాఖ వాసి

ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న నౌకపై అమెరికా చేసిన దాడిలో ముగ్గురు భారతీయులు మృతి చెందిన విషయం తెలిసిందే.

పేజ 2లో ▶

రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

- మెట్రో ఫేజ్-2 ను వెంటనే ఆమోదించాలి
- వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సిఎం చర్చలు
- ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్-2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్‌ఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్‌ఎండీఏ మాస్టర్ ఎ÷-లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ల్గ÷దరాబాద్ అమరావతి బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు.

వివరాలు 2 లో..

డీఎస్సీ మెరిట్ లిస్టులన్నీ ఇప్పటికీ వెబ్‌సైట్‌లోనే..

అమరావతి: మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ అన్నారు. మెరిట్ లిస్టులన్నీ ఇప్పటికీ వెబ్‌సైట్‌లో ఉన్నాయని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన

2లో ▶

విశాఖ ఉక్కుపై వైకాపాకు మాట్లాడే హక్కు లేదు: మంత్రి అచ్చెన్న

2లో

అద్దె భవనాలకు ఇక స్వస్తి

- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు.

పేజ 2లో ▶

రూ.5వేల కోట్ల భారీ మోసం
కుట్రను భగ్నం చేశాం

- రూ.5 వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేశామని సీపీ సజ్జనర్ వెల్లడి.
- నిషేధిత క్యూనెట్ సంస్థ ప్రస్తుతం 'ఇగ్నైట్' పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు.
- 25 ఏళ్లుగా పేర్లు మార్చుకుంటూ అమాయకులను మోసం చేస్తున్న అంతర్జాతీయ నెట్‌వర్క్ అని ఆరోపణ.
- దేశవ్యాప్తంగా లక్షల మంది బాధితులు ఉన్నారని సీపీ పేర్కొన్నారు.
- మామిడిపండ్లు తిని మృతి చెందిన ఇద్దరు బాలికల కేసులో కారణాలు

2లో

ఇడి సోదాలతో జగన్‌లో వణుకు

2లో

పారదర్శకంగానే డిఎస్సీ నియామకాలు

- 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' పై కనీస అవగాహన లేని జగన్
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి

2లో

చిన్న ఉత్పత్తితోనే పెద్ద ఉపాధి!

వస్తు ఉత్పత్తికి పెద్ద పరిశ్రమలు మాత్రమే అనుకూలమనే వాదన ప్రపంచవ్యాప్తంగా ఉంది. కానీ కొన్ని దేశాలు పారిశ్రామిక వికేంద్రీకరణ అమలు జరిపి, విజయవంతంగా వస్తువులను ఉత్పత్తి చేస్తున్నాయి. వస్తు ఉత్పత్తిని వికేంద్రీకరించడం అంటే చిన్న చిన్న ఉత్పత్తి కేంద్రాలను స్థాపించడం. ఒక పెద్ద వస్తువును విడగొట్టి తయారు చేయడం. దీనివల్ల పరిశ్రమలు అన్ని జిల్లాలలో అన్ని గ్రామాలలో ఏర్పాటుచేసే అవకాశం కలుగుతుంది. ఉద్యోగ అవకాశాలు గ్రామాల్లో మెరుగుపడతాయి. అప్పుడు యువత పట్టణాల బాట పట్టదు. నగరాల మీద ఒత్తిడి కూడా తగ్గుతుంది. సాంకేతిక అంశాలతో కూడిన ఉత్పత్తిని ఇలా వికేంద్రీకరించడం వల్ల ఉత్పత్తి సామర్థ్యం కూడా మెరుగుపడుతుంది. నాణ్యమైన ఉత్పత్తులు తయారవుతాయి. దీనివల్ల ప్రభుత్వాలకు పెద్ద ఎత్తున రాయితీలు కల్పించాల్సిన అవసరమూ తగ్గుతుంది. ఆర్థికంగా ప్రభుత్వానికి లాభం చేకూరుతుంది.

దీనితో పాటు ప్రభుత్వం సొంత సాంకేతికతను అంటే గ్రామాల్లో ఉండే చేతి వృత్తులను, చేతి పనులను గుర్తించి, ప్రోత్సహించాలి. వాటికి తగిన సౌకర్యాలు కల్పించడం వల్ల పెద్ద మొత్తంలో ఉపాధిని కలిగించవచ్చు. భారతదేశంలో వ్యవసాయం తర్వాత చేనేత, చేతివృత్తులే ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఇప్పుడు మనం వాటి నుంచి వైదొలగి యాంత్రీకరణను ప్రోత్సహించాం. అందువల్ల గ్రామాలలో ఉపాధి లేక యువత నగరాల బాట పడుతోంది. పరిశ్రమలు స్థాపించేందుకు కొంత పరిశోధన చేయాల్సి ఉంటుంది. ఏయే ప్రాంతాలలో ఏయే ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. వాటిని ఏ పరిశ్రమలుగా వృద్ధి చేయొచ్చు అనే విషయం పరిశీలించాలి. ఉదాహరణకు ఉత్తరాంధ్ర వెంబడి ఉన్న తూర్పు కనుమల నుంచి వచ్చే అటవీ ఉత్పత్తులను పరిశ్రమలుగా మార్చవచ్చు. తూర్పు కనుమల్లో పనస, చింతపండు, కాఫీ విరివిగా లభిస్తుంది. వీటిని పరిశ్రమలుగా మార్చవచ్చు. అలాగే ఇక్కడి అటవీ ప్రాంతంలో చాలా రకాలైన వనమూలికలు, సహజమైన రంగులు లభిస్తాయి. వీటిని పెద్ద ఎత్తున విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి అమ్మవచ్చు. ఇక్కడ ఉండే సహజమైన చలి వాతావరణం మొక్కల ఉత్పత్తికి అనుకూలంగా ఉంటుంది. దీనిని ఆసరా చేసుకుని మొక్కల ఉత్పత్తి పరిశ్రమను ఏర్పాటు చేయవచ్చు.

దీనివల్ల గిరిజన యువతకు ఉపాధి లభిస్తుంది. నాణ్యమైన మొక్కలను ఉత్పత్తి చేసి భారతదేశమంతటా అమ్మవచ్చు. కరక్కాయ, ఎర్రచందనం, నరమామిడి, తెల్ల మద్ది, నల్ల మద్ది వంటి అనేక రకాలైన చెట్లు ఈ ప్రాంతంలో ఉన్నాయి. వీటిని సహజమైన రంగులను తయారు చేయడానికి వినియోగించవచ్చు. అలాగే గ్రామాల్లో ఉన్న కమ్మరి, కుమ్మరి, చేనేత, బొమ్మల తయారీ వంటి వృత్తులను గుర్తించి ఆయా ప్రాంతాలలో తయారీ కేంద్రాలను నెలకొల్పడం ద్వారా స్థానిక కులవృత్తిదారులకు ఉపాధి కల్పించవచ్చు. కానీ ఇప్పుడు జరుగుతున్నది దీనికి భిన్నంగా ఉంది.

రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేశాం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అద్దె భవనాలకు ఇక స్వస్తి

మొదటిపేజీ తరువాయి

బాలికల మరణాలకు కారణాలు కనుగొంటాం మామిడిపండ్లు తిని అక్కాచెల్లెళ్లు చనిపోయిన ఘటనపై సీసీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారాయణగూడ పీఎస్ పరిధి విఠల్‌వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థాలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

డీఎస్సీ మెరిట్ లిస్టులన్నీ ఇప్పటికీ వెబ్‌సైట్‌లోనే..

మొదటిపేజీ తరువాయి

"హారిజాంటల్ రిజర్వేషన్ విధానాన్ని అర్థం చేసుకోలేక విమర్శలు చేస్తున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు వచ్చిన అందరికీ ఉద్యోగాలు రావని నోటిఫికేషన్‌లోనే చెప్పాం. ఏకాంబరం అనే వ్యక్తికి 125 ర్యాంకు వచ్చింది.. అతను బీసీ 'డి' కేటగిరీకి చెందిన వ్యక్తి. ఆ కేటగిరీలో 110 ర్యాంకుల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ఆన్‌లైన్ విధానంలో అంతా పారదర్శకంగా ఉంటుంది. రిజక్షన్ లిస్టు అంటూ ఏదీ పెట్టలేదు" అని తెలిపారు.

చురుగ్గా 'నైరుతి'..

ఏపీలో పలు జిల్లాలకు వర్షసూచన

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి ఉత్తర కోస్తాంధ్ర వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. తెలంగాణ మీదుగా దక్షిణకోస్తాపై మరో ఉపరితల ఆవర్తనం, ద్రోణి ఏర్పడింది. వీటి ప్రభావంతో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశమున్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

"ఇవాళ అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీవర్షాలు కురిసే అవకాశముంది. శుక్రవారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, నంద్యాల, కడప, అనంతపురం, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే వీలుంది. కొన్నిచోట్ల గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముంది" అని వాతావరణ కేంద్రం తెలిపింది.

తెలంగాణలోనూ..

తెలంగాణలోనూ పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశమున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇవాళ నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షం కురిసే వీలుందని వెల్లడించింది. రేపు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందని పేర్కొంది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

నౌకపై దాడి ఘటన.. మృతుల్లో విశాఖ వాసి

మొదటిపేజీ తరువాయి

వీరిలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి చెందిన మెరైన్ ఇంజినీర్ సురేష్ పట్నాల (44) ఉన్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు, దిల్లీలోని ఆంధ్రా భవన్ అధికారులు ధ్రువీకరించారు.

సురేష్‌కు భార్య భార్గవితో పాటు 13, 10 ఏళ్ల వయసున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. త్వరలో (జూన్ 24న) 15వ తమ వివాహ వార్షికోత్సవం అని.. అంతలోనే తన భర్త శాశ్వతంగా దూరమయ్యారని భార్గవి విలపించారు. ఐదు నెలలపాటు విధుల్లో ఉన్న సురేష్.. త్వరలోనే ఇంటికి వచ్చేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే అనుమతి కూడా పొందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

ఏం జరిగిందంటే..!

"నౌక జనరేటర్‌లో సమస్య తలెత్తడంతో దాన్ని తనిఖీ చేసేందుకు సురేష్ వెళ్లారు. అదే సమయంలో దాడి జరగడంతో తప్పించుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు చెప్పారు. వాస్తవానికి మరో చీఫ్ ఇంజినీర్‌కు తోడుగా ఉండేదుకు పది రోజుల డ్యూటీ కోసం సురేష్ వెళ్లారు. కానీ, అక్కడి పరిస్థితుల కారణంగా విధులు నిర్వర్తించాల్సిన కాలాన్ని పొడిగించారు. ఈ దాడికి ముందు సుమారు వారం రోజులుగా నౌక ఆ ప్రాంతంలోనే ఉంది. అక్కడ ఆంక్షలు, జామర్ల కారణంగా ఆడియో, వీడియో కాల్స్ చేసుకోవడం కుదరలేదు. కేవలం టెక్స్ట్ మెసేజ్‌లు మాత్రమే పంపించుకోగలిగాం" అని భార్గవి వివరించారు.

ఇడి సోదాలతో జగన్‌లో వణుకు

మొదటిపేజీ తరువాయి

అందుకే డైవర్షన్ పాలిటిక్స్

చింతకాయల విజయ్ విమర్శలు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టిడిపి రాజ్యసభ అభ్యర్థి చింతకాయల విజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీ అధికారుల సోదాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అసత్య ఆరోపణలతో జగన్ మీడియా ముందుకు వచ్చారని ధ్వజమెత్తారు. జగన్ పీఏ సహా అనుచరగణమంతా ఈడీ సోదాల్లో అడ్డంగా దొరుకుతుండటంతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారని ఎద్దేవా చేశారు. గురువారం అమరావతిలో విజయ్ మీడియాతో మాట్లాడారు. ఈడీ సోదాలతో అసలు సూత్రధారి జగన్‌కు వెన్నులో వణుకు మొదలైందని విజయ్ విమర్శించారు. ఈడీ తన దాకా వస్తుందని.. ఆయనకు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. కాక్రోచ్‌లు వచ్చేది జగన్ కోసమేనని సెటైర్లు గుప్పించారు. జెన్ జీ, జెన్ ఆల్ఫాతో ఉండటంతోనే.. గత ఎన్నికల్లో 11సీట్లకు గొడ్డలి పార్టీని ప్రజలు పరిమితం చేశారని విమర్శించారు. వెన్నుపోటు, గొడ్డలి పార్టీ, కోడి కత్తి, డైవర్షన్ రాజకీయాలకు ప్యాంటు, షర్టు వేస్తే అది జగన్‌లాగా ఉంటుందని సెటైర్లు గుప్పించారు. చంద్రబాబు, లోకేశ్‌లు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తామని చెప్పుకొచ్చారు. టీడీపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరుగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రయోగాలు కొత్త కాదని.. పార్టీ ఐడియాలజీని ముందుకు తీసుకెళ్తామని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.

పారదర్శకంగానే డిఎస్సీ నియామకాలు

మొదటిపేజీ తరువాయి

పారదర్శకంగా జరిగిన డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో కూడా వైఎస్ జగన్ గొడ్డలి రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ నేతలకు 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' అంటే ఏమిటో కూడా కనీస అవగాహన లేదని టీడీపీ ఎమ్మెల్సీ ఎద్దేవా చేశారు. వైసీపీ తమ రాజకీయ విద్రోహ కార్యకలాపాల కోసం నిరుద్యోగ యువతను వాడుకుంటోందని విమర్శించారు. గురువారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. 'నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందంగా జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఆరోపణను ఆధారాలతో సహా నిరూపిస్తుంటే.. జగన్ కళ్లున్నా చూడలేని కబోదిలా మాట్లాడుతున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. వైసీపీ ముఠా కంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులే నయమని.. వారి కంటే దారుణంగా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది సెప్టెంబర్ 15వ తేదీన అభ్యంతరాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన తర్వాతే డీఎస్సీ '÷నైల్ సెలక్షన్ లిస్ట్' విడుదల చేశామని గుర్తు చేశారు. ఎస్‌సీఈఆర్టీ నిపుణుల ప్రత్యేక భద్రత నడుమ మొత్తం పక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని వివరించారు. సమాచార వ్యవస్థ లేని రోజుల్లో ఆఫీసుల వద్ద రిజల్ట్స్ నోట్స్ పెట్టే వారని.. కానీ నేడు అంతా ఆన్‌లైన్‌లో స్పష్టంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో దొంగ సర్టిఫికెట్లతో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ పోటీల్లో కేవలం పాల్గొన్న వారికి దొంగ సర్టిఫికెట్లతో సచివాలయ ఉద్యోగాలు కట్టబెట్టారని విమర్శించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడ గురించి తెలియకుండా వైఎస్ జగన్ సచివాలయ ఉద్యోగాలు ఇచ్చారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగాల్లో క్రీడాకారులకు న్యాయం చేశానని జగన్ సిగ్గు లేకుండా అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆమోదించిన 65 ఆటల జాబితానే పోర్టల్‌లో ఉంచామని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. అందులో కూటమి ప్రభుత్వం సొంతంగా చేర్చిన ఆట ఒక్కటి కూడా లేదన్నారు. యాదయ్య అనే క్రీడాకారుడు సరైన సర్టిఫికెట్స్ సమర్పించ లేదు.. ఆ విషయమే అతడు గ్రీవెన్స్‌లో కూడా ఒప్పుకున్నారని వివరించారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న బొంత రోశయ్య అనే వ్యక్తిపై ఫోన్ నెంబర్‌తో సహా ఎఫ్ఐఆర్ నమోదైందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలిపారు. వ్యవస్థలను మేనేజ్ చేసే వైఎస్ జగన్‌కు..7 ఏళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో నోటీసులు ఇచ్చి వివరణ తీసుకుంటారనే కనీస చట్ట పరిజ్ఞానం కూడా లేదా? అంటూ వైసీపీ అధినేతను ఆయన ప్రశ్నించారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన జగన్మోహన్ రెడ్డి.. నేడు అవినీతికి వ్యతిరేకంగా పోరాడతాననడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డీఎస్సీ స్కామ్‌పై చర్చించే దమ్ము వైఎస్ జగన్‌కు ఉందా? అని సవాల్ విసిరారు. కూనా రవికుమార్, భరత్‌లపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని మొన్ననే వైసీపీకి ఛాలెంజ్ చేశామని గుర్తు చేశారు.

సోదాల్లో రూ.కోట్లు గుర్తింపు..

భార్య కుట్టుమిషన్ ఆదాయమట!

మొదటిపేజీ తరువాయి

మధ్యప్రదేశ్‌లో ఓ ప్రభుత్వ ఉద్యోగి నివాసంలో లోకాయుక్త పోలీసుల సోదాల సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సోదాల్లో భాగంగా దాదాపు రూ.11 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు గుర్తించారు. అయితే, వీటికి సంబంధించి ఉద్యోగి ఇచ్చిన సమాధానంతో దర్యాప్తు అధికారులు కంగుతిన్నారు. తన భార్య కుట్టు మిషన్, అల్లికలు చేస్తూ సంపాదించినవని చెప్పడం గమనార్హం.

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న లక్ష్మీనారాయణ్ కండ్వాల్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఇందౌర్‌లోని ఆయన నివాసంలో లోకాయుక్త పోలీసులు బుధవారం సోదాలు చేపట్టారు. ఆయన జీతభత్యాలు, వ్యవసాయ వనరుల నుంచి వచ్చే ఆదాయం మొత్తం కలిపి రూ.2.8 కోట్లుగా అంచనా వేశారు. కానీ, సోదాల్లో మాత్రం ఆయనకు మొత్తం రూ.10.83 కోట్ల ఆస్తులు ఉన్నట్లు లెక్కగట్టారు.

ఈ అక్రమ ఆస్తులపై లక్ష్మీనారాయణ్‌ను అధికారులు ప్రశ్నించగా.. తన భార్య కుట్టు మిషన్, అల్లికల పని ద్వారా డబ్బు సంపాదిస్తోందని చెప్పడం గమనార్హం. కండ్వాల్ కుటుంబ సభ్యుల బ్యాంకు అకౌంట్లను స్తంభింపజేశామని, బ్యాంకుల నుంచి పూర్తి వివరాలు అందిన తర్వాత ఆయన మొత్తం ఆస్తులపై పూర్తి స్థాయిలో అంచనాకు వస్తామన్నారు. ఇదిలాఉంటే, మరో ఆరు నెలల్లో కండ్వాల్ పదవీ విరమణ చేయనున్నట్లు తెలిసింది.

వారు గృహిణులు మాత్రమే కాదు..

జాతి నిర్మాతలు: సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

కుటుంబాన్ని నడిపే మహిళలు కేవలం గృహిణులు మాత్రమే కాదని.. ఈ దేశాన్ని నడిపించే జాతి నిర్మాతలని సుప్రీంకోర్టు (రాబజూతీవఎవ జశీబతీ) అభివర్ణించింది. ఆమె కేవలం ఇంటి పనులు మాత్రమే చేయడం లేదని, భావి తరాలను తీర్చిదిద్దుతూ, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంది. ఓ ప్రమాద కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

"గృహిణి అంటే ఇంటిపెద్దపై ఆధారపడే వ్యక్తిగా పరిగణించడం విడ్డూరంగా అనిపిస్తోంది. ఎందుకంటే వాస్తవానికి ఓ కుటుంబమంతా నిత్యం ఆమెపైనే ఆధారపడుతోంది. కానీ, ఆమె విలువకు తగిన గుర్తింపు లభించడం లేదు. వివిధ రంగాల్లో మహిళలు విజయం సాధిస్తున్నప్పటికీ.. ఇంటి పనుల విషయంలో ఆమెను ఇప్పటికీ తక్కువగానే అంచనా వేస్తున్నాం. కానీ, ఆమె లేకపోతే ఇంట్లో ఎన్నో పనులు ఆగిపోతాయి. ఆమె చేసే పని వెలకట్టలేనిది. కానీ, ఒకవేళ దాన్ని ఆర్థికంగా లెక్క కడితే.. నెలకు కనీసం రూ.30వేల కంటే ఎక్కువే అవుతుంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

జీతం లేకుండా మహిళలు చేసే ఇంటి పనులు.. దేశ జీడీపీలో 15-17 శాతం వాటాకు సమానమనే అంచనాలున్నాయి. అయినప్పటికీ ఆమెకు మనం ఎలాంటి వేతనం చెల్లించడం లేదు సరికదా.. వారికి సరైన గుర్తింపు కూడా లభించడం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ సందర్భంగా వివాహ వ్యవస్థలో అనాదిగా వస్తోన్న ఆచారాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. "పెళ్లంటే పనుల కోసం ఓ మనిషిని నియమించుకోవడం కాదు. ఇంటి పనుల బాధ్యత ఆడవాళ్లదే అనే అభిప్రాయం చాలా మందిలో ఉంటోంది. కానీ, ఇందులో దంపతులిద్దరికి సమాన బాధ్యత ఉంటుంది. వివాహం జరిగిందన్న కారణంతో ఓ మహిళ తన కలలను, లక్ష్యాలను త్యాగం చేయాల్సిన అవసరం లేదు. పెళ్లి అంటే.. మహిళ గుర్తింపునకు ముగింపు కాదు" అని ధర్మాసనం అభిప్రాయపడింది.

పంజాబ్‌కు చెందిన ఓ మహిళ 2001లో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో పరిహారం కోరుతూ ఆమె భర్త, ముగ్గురు పిల్లలు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. సమయంలో ఆమె కుటుంబానికి రూ.2.42లక్షల పరిహారం ఇవ్వాలని ట్రైబ్యునల్ ఆదేశించింది. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన బాధిత కుటుంబం పంజాబ్, హరియాణా హైకోర్టును ఆశ్రయించింది. అనంతరం ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరింది.

విశాఖ ఉక్కుపై వైకాపాకు మాట్లాడే హక్కు లేదు: మంత్రి అచ్చెన్న

మొదటిపేజీ తరువాయి

కోటబొమ్మాళి: విశాఖ ఉక్కుపై మాజీ సీఎం జగన్, వైకాపా నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలోని తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక విశాఖ ఉక్కును కాపాడేందుకు రూ.13 వేల కోట్ల ప్యాకేజీ మంజూరు చేయించామని గుర్తు చేశారు. పరిశ్రమ పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. యూరియా అధిక వినియోగం ప్రమాదకరమని, ఈ ఏడాది నుంచి కొత్తగా యాప్ విధానం అమలు చేస్తున్నామన్నారు. దాని ద్వారా ఎంత యూరియా అవసరమనేది గుర్తించి ముందస్తుగానే స్లిప్ ఇస్తామని, ఎక్కడ కావాలంటే అక్కడ పొందవచ్చునన్నారు.

రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

మొదటిపేజీ తరువాయి

120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

మండలంలో పలు అభివృద్ధి పనుల ను ప్రారంభించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి..

మహేశ్వరం, జూన్ 11, జనసముద్రం న్యూస్:

చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గురువారం మహేశ్వరం మండల పరిధిలోని తూప్రాకుర్దు, సిరిగిరి పురం, డబిల్ గూడ గ్రామాలలో బిజెపి పార్టీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు జై శ్రీ రామ్ అంటూనే మరోవైపు అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలిచిందని దేశ ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో బిజెపి ఒంటరిగా పోటీ చేసి ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా ప్రత్యేక చొరవతో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తపరిచారు. పునర్విభజనలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం రెండు నియోజకవర్గాలు లుగా మారనుందని తెలిపారు. రెండు నియోజకవర్గం స్థానంలో బిజెపి అభ్యర్థులే ఘనవిజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తపరిచారు. కేంద్రం ఇచ్చిన నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులతోనే పనులను సాగిస్తున్నారని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రోడ్ల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేశారని ఆయన

గుర్తు చేశారు. నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి చేయలేకనే బిజెపి పార్టీపై నిందలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నిధులతో మహేశ్వరం మండలంలో దాదాపుగా ఒక కోటి 25 లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. కందుకూరు మండలంలో 85 లక్షల నిధులతో పనులను చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. కందుకూరు మండలంలో రోడ్లకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి 117 కోట్లు నిధులను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఒక కోటి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఒక తెలంగాణలోనే 55 లక్షల టన్నుల ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మహేశ్వరం మండలం సమీపంలో సిద్దాపూర్ కు డంపింగ్ యార్డ్ ను తరలించే ప్రయత్నం జరుగుతుందని దాన్ని విరమించుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మన్ సాన్ పల్లి వద్ద అన్ని కుల సంఘాలకు ఎన్నికల ముందు స్థలాలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కడం జరిగిందని తెలిపారు. ఆ కుల సంఘాలకు ఎలాంటి సర్టిఫికెట్లు ఇవ్వలేదని, ఆ శిలాఫలకాలు వద్ద బిజెపి ఆధ్వర్యంలో త్వరలోనే పిండ ప్రధానం కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. అనంతరం డబిల్ గూడా లో సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య 8 లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ఫిల్టర్ ను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టి.యాధిష్ రాష్ట్ర నాయకులు బసవ పాపయ్య గౌడ్, కడారి జంగయ్య యాదవ్, అనంతయ్య గౌడ్, సుదర్శన్ రెడ్డి, కుండే వెంకటేష్, మాధవాచారి, జిల్లా, మండల నాయకులు సుదర్శన్ యాదవ్, శ్రవణ్, రాంరెడ్డి, కాసాని వెంకటేష్ గౌడ్, సర్పంచులు తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్, బుగ్గని యాదమ్మ యాదయ్య, నేనావత్ రాజు నాయక్, వినోద్,ధార నరసింహ మాజీ సర్పంచులు రఘుపతి గౌడ్, కాసుల సురేష్, బుగ్గని శంకర్ నాయకులు సునీత రెడ్డి, దేశ్యా నాయక్, నాగరాజు, కృష్ణా నాయక్, మోతే యాదయ్య, పాండు నాయక్, హనుమంతు నాయక్, పంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంచలోహ గరుడ విగ్రహం కేసును చేదించిన తంగళ్లపల్లి పోలీసులు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 10

తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాగశాల నుండి 22-01-2026 తేదీన దొంగిలించబడిన పంచలోహ గరుడ విగ్రహం కేసును తంగళ్లపల్లి పోలీసులు ఛేదించారు. గౌరవ న్యాయస్థానంఆదేశాల మేరకు నిందితుడు చైతన్య మణికంఠను కస్టడీలోకి తీసుకొని విచారించగా, అతడు తన సహచరులతో కలిసి దేవస్థానం నుండి పంచలోహ గరుడ విగ్రహాన్ని దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి స్వచ్ఛంద ఒప్పుకోలు మేరకు వేములవాడ మండలం తేలుకుంట ఇంద్రనగర్ అగ్రహారం గ్రామంలోని అతని నివాసం వద్ద దాచిపెట్టిన పంచలోహ గరుడ విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న పంచలోహ గరుడ విగ్రహం సుమారు 15 నుండి 20 కిలోల బరువు కలిగి ఉండి, దాని విలువ సుమారు రూ.30,000/- వరకు ఉంటుందని అంచనా వేయబడింది.

ఈ కేసును ఛేదించి దొంగిలించబడిన పంచలోహ గరుడ విగ్రహాన్ని స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ ఐ శ్రీ ఉపేంద్ర చారి ఏఎస్ఐ జాన్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి పోలీస్ కానిస్టేబుళ్లు సంపత్ మరియు శ్రావణ్‌లను సిరిసిల్ల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎస్‌డిపిఓ శ్రీ కె.నాగేంద్ర చారి సిరిసిల్ల రూరల్ సి ఐ శ్ కె. నాగేశ్వర రావు అభినందించారు. వారి చొరవ, నిబద్ధత మరియు సమర్థవంతమైన దర్యాప్తు ఫలితంగానే కేసు త్వరితగతిన ఛేదించబడిందని కొనియాడారు.

ప్రజలు దేవాలయాలు మరియు ఇతర ఆధ్యాత్మిక కేంద్రాల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పి కె.నాగేంద్ర చారి కోరారు

అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవాలి,

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11, 2026:

అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని చెన్నూర్ అటవీ రేంజ్ పరిధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి, అటవీ డివిజన్ అధికారి, గ్రామాల సర్పంచ్ లు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం కొరకు అటవీ ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలోని మొసళ్ళ పార్క్, ఇతర ప్రాంతాలను పర్యాటకుల కొరకు తీర్చిదిద్దాలని, తద్వారా పర్యాటక ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈసారి అధిక దిగుబడి వచ్చిందని, దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిర్ణీత తేది కంటే ముందుగానే లారీలు, హమాలి సమస్యలను పరిష్కరించుకుంటూ వేగంగా కొనుగోలు చేయడం జరిగిందని, అకాల వర్షాల దృష్ట్యా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇండ్లు, 2వ విడతలో 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకునే స్తోమత లేని వారికి ఇండ్లు కట్టించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, అర్హులకు పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ లో 5 పడకలతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 23 మంది వైద్యులతో పాటు సిబ్బందిని నియమించి వైద్య పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. 10 పడకలతో ఐసీయూ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి దాదాపు 2 వేల మంది విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 2 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వృత్తి విద్య నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని, జిల్లాలో కమ్యూనిటీ ప్రాంతాలు, అటవీ ప్రాంతాలలో మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లాలో మైనింగ్ ప్రాంతాలు అధికంగా ఉన్నాయని, వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు, ప్రకృతిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అడవి పై ఆధారపడి జీవిస్తున్న ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా జంగల్ సఫారీలు ఏర్పాటు చేయడం జరిగిందని, బటర్ఫ్లై పార్క్ ను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మందమర్రి పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో కొనసాగుతున్న జర్మన్ భాషా శిక్షణ తరగతులను ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్, అధికారులతో కలిసి సందర్శించి తరగతుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11, 2026:

ఇంటింటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ అమృత్ 2.0 పథకంలో భాగంగా త్రాగునీటి సరఫరా సంబంధిత పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపరచడమే అమృత్ 2.0 పథకం ప్రధాన లక్ష్యమని, పనులలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య శాఖ ఈఈ, డీఈఈ లతో మాట్లాడి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల అమలులో సమన్వయం పెంచి, అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని సమకూర్చి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. అమృత్ 2.0 పనుల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్పర్సన్, ప్రజారోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ కి ఆయురారోగ్యాలు శక్తి విజయాలు కలగాలి..

చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

మహేశ్వరం, జూన్ 11 జన సముద్రం న్యూస్:

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అత్యధిక కాలం పాటు దేశానికి ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంగా వారికి మరింత ఆయురారోగ్యాలు, శక్తి విజయాలు కలగాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం మహేశ్వరంలో ప్రసిద్ధిగాంచిన శివగంగ పుణ్యక్షేత్రంలో బిజెపి నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోడీ తన నాయకత్వం దూరదృష్టి ప్రజాసేవలో దేశ అభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్నారని ఆయన కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం అనేక విజయాలను సాధిస్తుందని తెలిపారు. ప్రపంచంలో హార్దిక వ్యవస్థలలో ఒకటిగా భారతదేశం ఎదుగుతుందని చెప్పారు. డిజిటల్ ఇండియా ద్వారా పారదర్శక పాలనకు నిదర్శనంగా ఉందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. చంద్రయాన్ త్రి విజయంతో అంతరిక్ష రంగంలో భారత ప్రతిష్టను పెంచడం జరిగిందని చెప్పారు. వికసిత భారత దేశ నిర్మాణంలో నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర నాయకులు బసవ పాపయ్య గౌడ్, కడారి జంగయ్య యాదవ్, అనంతయ్య గౌడ్, మిద్దే సుదర్శన్ రెడ్డి, కుండె వెంకటేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టి. యాదీష్, మాధవాచారి, సుదర్శన్ యాదవ్, శ్రవణ్, మద్దిరామిరెడ్డి, కాసాని వెంకటేష్ గౌడ్, సర్పంచులు తుమ్మటి ఆండాలు కృష్ణ యాదవ్, బుగ్గని యాదమ్మ యాదయ్య, నేనావత్ రాజు నాయక్, వినోద్, ధార నరసింహ, మాజీ సర్పంచులు రఘుపతి గౌడ్, కాసుల సురేష్, బుగ్గని శంకర్ నాయకులు సునీత, దేశ్యానాయక్, నాగరాజు, కృష్ణా నాయక్, మోతే యాదయ్య, పాండు నాయక్, హనుమంతు నాయక్, పంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాదా బైనామా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11, 2026:

సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాలలోని తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కరణలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ తదితర సేవల ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సేవలను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్న దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, సూపర్వైజర్లు, ఎ ఈ ఆర్ ఓ లు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి,

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11, 2026:

ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ అధికారి వాసురాం, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఆహార భద్రత ప్రమాణాలను అందరూ పాటించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను ఆహార భద్రతా శాఖ అధికారులు పరీక్షించాలని తెలిపారు. ఆహార సంబంధిత వివిధ వ్యాపార సంస్థలలో కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు తమ కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ నమోదు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరు తహసీల్దార్ అబ్దుల్ ఫరూక్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఇంజేటి కుమారస్వామి

మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్ష

మొగల్తూరు, జూన్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

మొగల్తూరు మండల తహసీల్దార్ శ్రీ అబ్దుల్ ఫరూక్‌ను మాల మహానాడు మండల అధ్యక్షుడు కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. మండల ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పరిపాలనలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నట్లు పీవీ రావు మొగల్తూరు మండలం మాల మహానాడు మండల ప్రెసిడెంట్ ఇంజేటి కుమారస్వామి శుభాభినందనలు తెలిపారు. తహసీల్దార్ అబ్దుల్ ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గుడివాడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గ ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.11.

అభివృద్ధి పనులు అమృత్ 2.0 పనులపై సమగ్ర సమీక్ష....వారంలో స్టోరేజ్ రిజర్వాయర్ పనులు ప్రారంభం...15 రోజుల్లో బేతవోలు చెరువు అభివృద్ధి పనులు మొదలుపాత పైప్‌లైన్‌ల స్థానంలో నూతన పైపులైన్‌లు ఏర్పాటు....పట్టణ అభివృద్ధిలో మెగా ఇంజినీరింగ్ భాగస్వామ్యమని వెల్లడి....పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.అధికారుల సమన్వయంతో ఒక్కొక్క పనిని ముందుకు తీసుకెళు న్నామని ఆయన పేర్కొన్నారు.గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధ్యక్షతన మెగా ఇంజినీరింగ్ ప్రతినిధులు, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అమృత్ 2.0 పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ మరియు అధికారులు వివిధ అభివృద్ధి పనుల పురోగతి వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. త్రాగునీటి సరఫరా ప్రాజెక్టులో భాగంగా 3 ఎలివేటెడ్ లెవెల్ స్టోరేజ్ రిజర్వాయర్ల పనులను వారం రోజుల్లో ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. యు జి డి నెట్‌వర్క్‌కు సంబంధించి రాజేంద్రనగర్ ఏరియాలో నెల రోజుల్లో పనులు మొదలుపెడతామని, బేతవోలు చెరువు అభివృద్ధి పనులు 15 రోజుల్లో ప్రారంభిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ఒక్కొక్క పనిని ముందుకు తీసుకెళు న్నామన్నారు. పట్టణంలో అనేక ప్రాంతాల్లో ఉన్న పాత త్రాగునీటి పైప్‌లైన్‌ల స్థానంలో నూతన పైప్‌లైన్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.పట్టణ అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అవుతున్న మెగా ఇంజినీరింగ్ సంస్థ నిర్వాహకులకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు.ా4లో భాగంగా గుడివాడ అభివృద్ధిలో మరింత మంది పారిశ్రామికవేత్తలు, సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఎం.ఈ ప్రసాద్,పబ్లిక్ హెల్త్ ఈ.ఈ ప్రవీణ్, డి.ఈ పాండురంగ, మున్సిపల్ డీఈ శరత్ చంద్ర, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, బూరగడ్డ శ్రీకాంత్, పంద్రాజు సాంబయ్య,చెకూరు జగన్మోహన్ రావు,మెగా ఇంజినీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

నరసాపురం జూన్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

నరసాపురం పట్టణంలో యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక యోగా అభ్యాసన కార్యక్రమం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, యోగం భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే యోగాంధ్ర--2026 కార్యక్రమం ద్వారా యోగాపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. యోగా సాధన ద్వారా క్రమశిక్షణ, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందుతాయని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, ఆర్డీఓ దాసిరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పొత్తూరి రామరాజు

నిత్యావసర వస్తువులు అందజేసిన ఆరోగ్య వర్షిణి ట్రస్ట్

నరసాపురం జూన్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

నరసాపురం నియోజకవర్గంలోని రామన్నపాలెం గ్రామం పిప్పల వారి తోట ప్రాంతంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం చవిచూసిన బాధిత కుటుంబాన్ని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు పరామర్శించారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న రామరాజు, ప్రమాదం కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి పార్టీ తరఫున మరియు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా కల్పించారు. అలాగే ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ ప్రతినిధి నాగిడి రాంబాబు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం, కిరాణా సరుకులు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.

అగ్నిప్రమాదం వల్ల నష్టపోయిన కుటుంబానికి మరింత సహాయం అందేలా కృషి చేస్తామని, వారికి అవసరమైన మద్దతు అందించేందుకు అందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు కోరారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, స్థానిక తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణం పరిశుభ్రత సాధ్యం : ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జనసముద్ర న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జూన్ 11)

జగిత్యాల పట్టణంలోని ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజ్, టవర్ సర్కిల్ సమీపంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, తడి-పొడి చెత్తను వేరుగా అందించాలని, వర్షాకాలంలో అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. "స్వచ్ఛ జగిత్యాల" లక్ష్య సాధనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సాధికారత, పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవారి పవిత్ర, గట్టపల్లి మానస, మూలస్థం లావణ్య మరియు ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో నిడమానూరు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ

నిర్వాసితులకు నున్న గ్రామంలోనే రెండు సెంట్ల ఇళ్ల స్థలం పట్టా.. ప్రభుత్వ హామీపై హర్షం వ్యక్తం చేసిన బాధితులు

విజయవాడ జనసముద్రం న్యూస్

విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ) నిర్మాణం నేపథ్యంలో రోడ్డు పోరంబోకు భూముల్లో నివసిస్తున్న నిర్వాసితులకు ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ లభించింది. తమకు న్యాయం చేయాలని నిర్వాసితులు చేసిన విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అర్హులైన ప్రతి కుటుంబానికి ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన పునరావాసం కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

దీంతో విజయవాడ రూరల్ మండల తహసీల్దార్ సుగుణ నిర్వాసితులతో సమావేశమై ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వివరాలను వెల్లడించారు. ప్యాకేజీ కింద ప్రతి అర్హ కుటుంబానికి రూ.6,36,000 నగదు పరిహారం అందజేయడంతో పాటు, నున్న గ్రామంలో రెండు సెంట్ల ఇళ్ల స్థలం పట్టా మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అధికారులు ప్రకటించిన ప్యాకేజీపై నిర్వాసితుల్లో అధిక శాతం మంది హర్షం వ్యక్తం చేస్తూ తమ అంగీకారాన్ని తెలిపారు. అభివృద్ధి పనుల కారణంగా ఇళ్లు కోల్పోతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సాయం, ఇళ్ల స్థలం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తమకు పెద్ద ఊరటనిచ్చిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బండి వెంకట్రావు (నాని), అడుసుమిల్లి నవీన్, అరవపల్లి రమేష్, మాదల నాని బాబు, శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నడూ లేని విధంగా నరసాపురం ప్రధాన పంట కాలవ ప్రక్షాళన

రైతులకు పంట నీరు పుష్కలంగా అందించడమే ప్రధాన లక్ష్యం

నరసాపురం జూన్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

రైతులకు సాగునీరు సమృద్ధిగా అందించాలనే లక్ష్యంతో నరసాపురం ప్రధాన పంట కాలవ ప్రక్షాళన పనులు చేపట్టి కాలవలో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారం, కలుపు మొక్కలను తొలగిస్తూ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.ప్రధాన పంట కాలవను శుభ్రపరచడం ద్వారా నీటి ప్రవాహం మెరుగుపడి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందని అధికారులు తెలిపారు. దీంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటల సాగు చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రక్షాళన పనులను స్థానిక రైతులు స్వాగతిస్తూ, కాలవల నిర్వహణను నిరంతరం చేపట్టాలని కోరుతున్నారు. రైతులకు పంట నీరు పుష్కలంగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దానికి స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించడం వలన పంట కాలువ అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి అని ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గుబ్బల మార్రాజు అధికారులు సమక్షంలో వివరాలు వెల్లడించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి సాగునీటి సరఫరాను మరింత సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఇంజనీర్ వెంకటనారాయణ నీటి సంఘం ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా కమిటీ సభ్యునిగా ములిసేట్టిరామ్మోహన్ రావు.

జనసముద్రం న్యూస్ జూన్ 11 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

భద్రాచలం పట్టణానికి చెందిన ములిసేట్టి రామ్మోహన్రావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈసీ మెంబర్ గా నియమిస్తూ జిల్లా బిజెపిపార్టీ అధ్యక్షు లు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనపై విశ్వాసంతో జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు రామ్మోహన్రావు జిల్లా బిజెపి అధ్యక్షునికి పార్టీ రాష్ట్ర నేత శ్రీ కుంజా ధర్మారావుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభి
వృద్ధికి కృషి చేస్తానని రామ్మోహన్ తెలిపారు.

ట్రాన్స్‌జెండర్‌లకోసం దర్బార్ కార్యక్రమం

ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ట్రాన్స్‌జెండర్‌లకు చేరాలి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

నెల్లూరు, జూన్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

ఉమ్మడి నెల్లూరుజిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్‌లతో ఎమ్మెల్యే ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, మీ సమస్యలు ఏమైనా ఉంటే నిర్భయంగా నాకు తెలియజేయండి, ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు మీకు చేరేలా చర్యలు తీసుకుంటాం. అర్హులైన ట్రాన్స్‌జెండర్‌లకు టిడ్కో గృహాలలో ఒక బ్లాక్ కేటాయించే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవప్రదమైన జీవనం కల్పించడం, ఉపాధి అవకాశాలు పెంపొందించడం మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో వారికి ప్రాధాన్యత కల్పించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ట్రాన్స్‌జెండర్ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి గురువారం నూజివీడు వాస్తవ్యులు మాడా వెంకటేశ్వరరావు దంపతులు రూ.1,01,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

నేడు జరిగే డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి.

మహేశ్వరం, జూన్ 11, జనసముద్రం న్యూస్:

నేడు జరిగే డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. వే టు న్యూస్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు 9866350536, 9966350536 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ సమస్యలను డయల్ యువర్ ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

ద్వారకాతిరుమలలో ఘనంగా 'యోగాంధ్ర-2026'.. నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలి: జేసీ అభిషేక్ గౌడ.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.

భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. గురువారం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి క్షేత్రంలోని అనివేటి కొత్త కళ్యాణ మండపంలో 12వ అంతర్జాతీయ 'యోగాంధ్ర-2026' దినోత్సవ వేడుకలు అత్యంత ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి.

కార్యక్రమంలో జేసీ అభిషేక్ గౌడ ముఖ్య అతిథిగా పాల్గొని, 10 మంది మాస్టర్ ట్రైనర్లు, సుమారు 650 మంది యోగా అభ్యాసకులతో కలిసి ఆసనాలు వేశారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా, వేదపండితులు ప్రార్థనా గీతాలను

ఆలపించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ..."యోగా అనేది కేవలం ఒక రోజు చేసే కార్యక్రమం కాదు, ఇది ఒక జీవనశైలి. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట సమయం కేటాయించి యోగా ఆచరించడం ద్వారా ఒత్తిడిని జయించి, సంపూర్ణ ఆరోగ్య ఫలితాలను పొందవచ్చు" అని పిలుపునిచ్చారు.

పర్యాటక ప్రాంతాల్లో యోగాకు ప్రాధాన్యత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏలూరు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించడమే కాకుండా, ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.జూన్ 19 పట్టిసీమ పోలవరం మండలంలో సామూహిక యోగా కార్యక్రమం.

జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏలూరు నగరంలో వెయ్యి మందికి పైగా అభ్యాసకులతో భారీ కార్యక్రమం.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో పి. జగదాంబ, ఆర్డీవో ఎం.వి. రమణ, ఐటీడీఏ పీవో కె. రాములు నాయక్, టూరిజం జిల్లా మేనేజర్ ఎస్. పట్టాభి రామన్న, డీపీవో జి. మల్లిఖార్జున రావు, ఆయుష్ అధికారి బి. భాస్కర్, డీఎంహెచ్ఓ డాక్టర్ యు. శోభ, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ అబ్దుల్ అజీజ్, ఇతర శాఖల అధికారులు, దేవస్థానం సిబ్బంది, వేద పాఠశాల విద్యార్థులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

"వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు

నెల్లూరు, జూన్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

గడచిన రెండేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలను వెన్నుపోటు పొడిచిందని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య తెలిపారు.

పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ

కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

ఈ నెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 9.00 గంటలకు నాయుడుపేట పట్టణంలోని సీ.ఎన్. తేజ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసి ప్రజలకు చేరవేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పారదర్శకంగా చేపట్టాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11, 2026:

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బూత్ స్థాయి ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహనతో పని చేసి ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను

ఆదేశించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 'ప్రధానమంత్రి పోషణ్' పథకం శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన వంట సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణలో పాల్గొని పరిశుభ్రతతో కూడిన, రుచికరమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాల్సిన అవసరాన్ని వివరించారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో చిన్న అంశాల విషయంలో కూడా నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. వంట కార్మికుల సమస్యలు, పాఠశాలల వారీగా ఉన్న అవసరాలు, సవాళ్లపై వివరాలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల ప్రవేశాల పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించి పాఠశాల అభివృద్ధిని సామూహిక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు.

అనంతరం తాండూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు మరుగుదొడ్డి నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా వైఎస్ఆర్ కడప జిల్లా వాసి మీసాల విశ్వనాథ్‌కు పీహెచ్‌డీ ప్రదానం

నెల్లూరు, జూన్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి

వైఎస్ఆర్ కడప జిల్లా, ఖాజీపేట మండలం, పుల్లూరు గ్రామానికి చెందిన మీసాల విశ్వనాథ్ కామర్స్ విభాగంలో ప్రొఫెసర్ ఎం. చంద్రయ్య గారి మార్గదర్శకత్వంలో (గైడెన్స్) ఆయన ఈ పరిశోధనను పూర్తి చేశారు ప్రతిష్టాత్మక పీహెచ్‌డీ (డాక్టరేట్) డిగ్రీని అందుకున్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాల కామర్స్ విభాగం ద్వారా ఆయన ఈ పరిశోధన పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్

నజీర్ చేతుల మీదుగా విశ్వనాథ్ ఈ డాక్టరేట్ పట్టాను అత్యంత వైభవంగా స్వీకరించారు.

పుల్లూరు గ్రామానికి చెందిన మీసాల వెంకట సుబ్బయ్య, అమ్మణ్ణి దంపతుల కుమారుడైన విశ్వనాథ్.. "పెర్ఫార్మెన్స్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఇన్ వైఎస్ఆర్ కడప డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" (ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కడప జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పనితీరు) అనే అంశంపై సుదీర్ఘ పరిశోధన చేశారు. తమ సొంత జిల్లాలోని పరిశ్రమల ఆర్థిక, వ్యాపార స్థితిగతులపై ఆయన చేసిన పరిశోధన ఎంతో ఉత్తమమైనదిగా గుర్తింపు పొందింది. గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకుని గ్రామానికి, జిల్లాకు పేరు తెచ్చిన డాక్టర్ మీసాల విశ్వనాథ్‌ను పుల్లూరు గ్రామ ప్రజలు, విద్యావేత్తలు, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అధ్యాపకులు మరియు మిత్రులు ఘనంగా అభినందించారు.

గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి,

పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11, 2026: మంచిర్యాల

జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ లతో కలిసి సందర్శించి గ్రంథాలయ

పరిధిలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు.

గ్రంథాలయంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అంతకుముందు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, తో కలిసి స్టేషన్ రోడ్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోటపోలూరులో త్రాగునీటి ఎద్దడి....

కారు చీకట్లో కోటపోలూరు.....
ప్రత్యేక అధికారి ఉన్నా సమస్యలకు పరిష్కారం కరువు.....
పంచాయతీ నిధులు ఉన్నా సమస్యలు పరిష్కారంలో జాప్యం...
ఒకప్పుడు ఆదర్శ పంచాయతీ ప్రస్తుతం సమస్యల నిలవు

నెల్లూరు, జూన్ 11, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట మండలం లోని కోటపోలూరు పంచాయతీలో ప్రజలు తీవ్రమైన త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తూర్పు హరిజనవాడ ప్రాంతంలో తాగునీరు సక్రమంగా అందకపోవడంతో మహిళలు, వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు.

గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిని నియమించి నెల రోజులు కూడా పూర్తికాకముందే పలు సమస్యలు వెలుగుచూడడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.

తాగునీటి కొరతతో పాటు కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో గ్రామం కారు చీకట్లో మునిగిపోతోందని గ్రామస్థులు వాపోతున్నారు.

ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందించాల్సిన పంచాయతీ యంత్రాంగం సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వేసవి కాలం ముగిసినా త్రాగునీటి సమస్య కొనసాగుతుండటంతో ప్రజలు దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రత్యేక అధికారి వెంటనే స్పందించి త్రాగునీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే ఉన్నతాధికారులు గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చిన్న వెంకన్న విమాన గోపుర పథకానికి విరాళం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విమాన గోపుర పథకానికి గురువారం ఏలూరు వాస్తవ్యులు తూము వెంకట నాగబాబు దంపతులు రూ. 1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం డీఈవో యర్రంశెట్టి భద్రాజి దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, విమాన గోపుర బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

అంగన్వాడీ సహాయకురాళ్ల పోస్ట్ లకు దరఖాస్తులు చేసుకోండి

సీడీపీఓ జహారాబీ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 11

అన్నమయ్య జిల్లా లో వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఖాళీగా ఉన్నటువంటి అంగన్వాడీ కార్యకర్తలు 11 మరియు అంగన్వాడి సహాయకురాలు 310 పోస్టుల్లో లక్కిరెడ్డిపల్లి మండలంలో 8 అంగన్వాడి సహాయకురాల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఐసిడిఎస్ సిడిపిఓ జహ్రాబి ప్రకటనలో తెలిపారు దరఖాస్తు చేసుకునేవారు 21 సంవత్సరాలు నిండినటువంటి వివాహిత, స్థానికురాలై ఉండాలి ఏ ఊరికి కేటాయించినటువంటి వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి కచ్చితంగా 10వ తరగతి పాస్ అయి ఉండాలి ఎక్కువమంది ఉన్నట్లయితే మెరిట్ ఆధారంగా తీసుకుంటారని ఆమె తెలిపారు . లక్కిరెడ్డిపల్లి మండలంలో అంగన్వాడి సహాయకురాళ్ల ఖాళీలు

1. దిగువ బత్తిన వారి పల్లి(బిసి సి)
2. గాండ్లపల్లి(ఎస్సీ)
3. గుడ్లవారిపల్లి(బిసి డి)
4. గురవయ్య గారి పల్లి (బిసి బి)
5. కృష్ణాపురం(వీహెచ్) వికలాంగులు
6. ముని రెడ్డి గారి పల్లి (బిసి డి)
7. నందివాండ్లపల్లి (హెచ్ హెచ్) చెవికి సంబంధించి వికలాంగులు
8. పాలెం గొల్లపల్లి (ఎస్సీ)

లక్కిరెడ్డి పల్లి మండలం లో ఈ 8 ఊరి వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, స్థానిక ఐసీడీస్ కార్యాలయం లో వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేసారు

చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో పీఎం నరేంద్ర మోడీ పేరుమీద ప్రత్యేక పూజలు

జన సముద్రం న్యూస్ 11/6/2026

అమడగూరు, మండలంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహిస్తూప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు వరుసగా ప్రజల చేత ఎన్నికై 4399రోజుల పాటు దేశానికి సేవలందిస్తూ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయన ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం దేశానికి సేవ చేయాలని కోరుతూ అమడగూరు మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో జన్మించిన ఒక భారతీయ జనతా పార్టీ కార్యకర్త ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతూ, ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన నాయకులలో ఒకరిగా నిలవడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమని అన్నారు.నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై విశిష్ట స్థానం సంపాదించిందని, దేశ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. అలాంటి నాయకుడికి దేశ ప్రజలందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.గత 12 సంవత్సరాల కాలంలో ప్రతి పేద కుటుంబానికి ఉచిత బియ్యం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భద్రత, రైతులకు అనేక సంక్షేమ పథకాలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతుల రాష్ట్ర కో-కన్వీనర్ ఎస్. హనుమంత్ రెడ్డిబీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఇందుకూరి సురేంద్ర రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు ఐ. రాము సుబ్బిరెడ్డిఉత్తప్పమెరువ రాంమోహన్తదితరులు పాల్గొన్నారు.

గూడల ఆదెమ్మకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాళి.

కావలి, జూన్:11

జనసముద్రం జిల్లా ప్రతినిధి.

కావలి పట్టణం పాతూరు ఈతముక్కల వారి వీధిలోని స్వగృహంలో నిర్వహించిన గూడల ఆదెమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదెమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఆదెమ్మ మరణం పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు బంధువులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి గా 12 ఏండ్లుగా ప్రభుత్వం లో ఉంటూ గలీజ్ రాజకీయాలు

●జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్

బీజేపీ గలీజ్ రాజకీయాలు చేస్తోంద ని ప్రధానమంత్రి గా 12 ఏండ్లుగా ప్రభుత్వం లో ఉంటూ గలీజ్ రాజకీయాలు చేస్తోంద ని అన్నారు మీనాక్షి నటరాజన్ ను ఉద్దేశపూర్వకంగా బీజేపీ అట్టుకుందిమధ్యప్రదేశ్ లో మూడో రాజ్యసభ సీట్ కోసం దిగజారుడు రాజకీయాలు చేసింద ని అన్నారు సదా సీదా మహిళ నేతమీనాక్షి నటరాజన్ మీనాక్షి లాంటి హిళలను బిజెపి అడ్డుకోవడం దౌర్భాగ్యం అని చెప్పారు ఎన్నికల కమిషన్ను వాడుకొని కాంగ్రెస్ రాజ్యసభ ను అడ్డుకుంది.ప్రధాని మోదికి నటరాజన్ ను అడ్డుకోవడంతో ఎం అవసారం అని ప్రైవేట్ ఫిర్యాదు లో ఎం ఉందొ లేదో తెలీదు. చిన్న కేస్ సాకుతో రిజక్టు చేస్తారా..అని ప్రశ్నించారు కామ ఫుల్ స్టాప్ లు కూడా చూసి ఎలెక్షన్ కమిషన్ చూసి ఆపేస్తుందాగాంధీ ఐడియాలజీ లో పని చేసే వ్యక్తి మీనాక్షి నటరాజన్ అని రాహుల్ గాంధీ చెప్తూనే ఉన్నారు ఓటు చోరీ చేసే గెలుస్తున్నార ని వెస్ట్ బెంగాల్లో అన్ని స్థానాల గెలుపు మీతో సాధ్యమా!అధికారం తో ఎన్నికల కమిషన్ అడ్డుపెట్టుకొని రాష్ట్రాలను కబ్జా చేస్తోంద ని ఆరోపించారు ఎన్నికల కమీషన్ సిస్టం ను బీజేపీకి బ్రేక్ చేస్తోంది. గలీజ్ రాజకీయాలు కాంగ్రెస్ కి ఎం అవసరం అని . 12 ఏండ్లు ప్రధాని గా మోడీ అధికారంలో ఉన్నారు. కుట్రలు..కుతంత్రాల పాలనే . పరిపాలన లో నీతి లేద ని అన్నారు . పనికి మాలిన ఇష్యును అడ్డం పెట్టుకుని మీనాక్షి

నామినేషన్ తిరస్కరణ చేశారుమోడీ కార్యాలయం ఇంత దుర్మార్గంగా వ్యవహరించింద ని ఒక్క సీటు కోసం ఇంత దిగజారుడు అవసరమా..? సిగ్గు పడాలా..? సిగ్గుపడ్వాల్సిన అంశమా అనేది బీజేపీ నేతలు ఆలోచించుకోండ ని పేర్కొన్నారు . అధికారం ఇచ్చింది పరిపాలన చేయండి అని మిమ్మల్ని నమ్మి మూడో సారి అధికారం ఇచ్చారు. మూడు కోట్ల ఉద్యోగం అన్నారు... నల్లదనం తెచ్చి అకౌంట్ లో వేస్తా అన్నారు అదీ లేద ని తెలిపారు . 12 ఏండ్లల్లో 24 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు ఏమైంది .. జవాబు ఉందా..?బీజేపీ నాయకుల మగతనం...ఇచ్చిన మాట నిలబెట్టుకుని నిరూపించుకోండి. అంతే కానీ...షార్ట్ కట్ లో రాజ్య సభ సభ్యత్వం లాక్కోవడం లో లేదు మీ మగతనం అని దొంగతనం చేసింది బీజేపీ వాళ్ళు..బురద జల్లేది దీ=నానటరాజన్ ఎంపీ కాకుండా నీతి మాలిన దొంగ వ్యవస్థ బీజేపీ ఆ బురద తెలంగాణ కాంగ్రెస్ నేతల మీద బురద జల్లుతుంద ని అన్నారు మీరు చేసిన పని కూడా మీరు చెప్పుకోలేని పరిస్థితిలిఅని హరీష్ రావు..ప్రతిపక్ష నాయకుడు కాబట్టి ఏదో ఒకటి మాట్లాడుతున్నాడుహరీష్ మా మీద బురద జల్లడం కాదు.. నీతిమాలిన చర్య చేసిన బీజేపీ నీ ఎందుకు ప్రశ్నించడం లేద ని ధ్వజమెత్తారు . మా దగ్గర నాయకులు బయటకు మాట్లాడతార ని . బీజేపీ లో మాట్లాడమని చెప్పండి. ప్రాంతీయ పార్టీల్లో ఒక్కడే హీరో . బీజేపీ లో ఎవరు మాట్లాడినా అప్పుడే ఖతం అవుతారు . స్వేచ్ఛ ఎక్కువ కాంగ్రెస్ లో.. అందుకే కాంగ్రెస్ అంటార ని అన్నారు . ఊహాగానాలకు సమాధానాలు ఉండవు. అనుమానాల మీద రాజకీయం నడవద ని అన్నారు . బీజేపీ తాను చేసిన దొంగతనం పై చర్చ లేకుండా మా పై బురద జల్లాడు . బాధితుల మైన మేము సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంద ని హరీష్ మాటలకు తాడు బొంగరం లేదు. ప్రభుత్వం ఉన్నప్పుడు మామ సంకలో ఉన్నాడ ని విమర్శించారు ఇప్పుడు రోడ్ల మీద పడ్డాడుకాంగ్రెస్ లో కోవర్ట్ లున్నారనే ఆరోపణలపై జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు కోవర్టులు ఉన్నారని బీజేపీ బురద జల్లి....తాను చేసిన దొంగతనం పై చర్చ జరగకుండా చూస్తుంద ని ఇక్కడ ఎవరైనా కోవర్టులు ఉంటే తొడ్కులు తీస్తాం. నమోదు కానీ కేసును...ఆధారంగా తీసుకుని నామినేషన్ తిరస్కరించార ని ఆగ్రహం వ్యక్తం చేశారు

'సీతమ్మ సాగర్' ఎన్జీటీ అడ్డంకులు అధిగమించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

●లీగల్ ఇష్యూస్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.. అడ్వకేట్ జనరల్‌తో సంప్రదింపులు

●నిరంతరం మానిటరింగ్ చేయాలని సాగునీటి శాఖ అధికారులకు ఆదేశం

●ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్టులపై జలసౌధలో ఉన్నత స్థాయి సమీక్ష

సీతారామ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నీళ్లు రావాలంటే అత్యంత కీలకమైన 'సీతమ్మ సాగర్ బ్యారేజీ' నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాల్సి ఉందని, దీనికి అడ్డంకిగా మారిన లీగల్ సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ బ్యారేజీ నిర్మాణానికి ప్రధాన అడ్డంకిగా ఉన్న ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) క్లియరెన్స్ తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని రకాల చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు.

?గురువారం హైదరాబాద్ ఎర్రమంజిల్ కాలనీలోని 'జలసౌధ'లో సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి

ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతమ్మ సాగర్ బ్యారేజీ ఎన్జీటీ క్లియరెన్స్, లీగల్ అడ్డంకులను తొలగించుకోవడానికి అడ్వకేట్ జనరల్ (ూ+) తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, సాగునీటి శాఖ అధికారులు ఇందులో ప్రత్యేక చొరవ చూపి, ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలను పర్యవేక్షించాలని (మానిటరింగ్) డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ బ్యారేజీ పూర్తయితేనే సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన అసెంబ్లీ నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధికి, ఆయా ప్రాంతాల్లో సాగునీటి వసతి కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టిందని భట్టి విక్రమార్క తెలిపారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న స్థానిక వనరులను గుర్తించి, వాటిని త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో కొనసాగుతున్న (ఆన్‌గోయింగ్) ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలను స్పష్టమైన నివేదిక రూపంలో సాగునీటి పారుదల శాఖ మంత్రికి సమర్పించాలని సూచించారు. మంత్రిత్వ శాఖ ప్రాధాన్యత క్రమాన్ని బట్టి ఆ నివేదికలను ఆర్థిక శాఖకు పంపితే, వాటిని పరిశీలించి వెంటనే బిల్లులు క్లియర్ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

"తక్కువ పెట్టుబడితో, ఎక్కువ ఎకరాలను సాగులోకి తీసుకురాగలిగే చిన్న తరహా సాగునీటి ప్రాజెక్టులపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో కీలకమైన భూసేకరణ (లాండ్ అక్విజిషన్), ఆర్ అండ్ ఆర్ (పునరావాస) ప్యాకేజీల పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అధికారులు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ బిల్లులను క్లియర్ చేయించుకోవాలని,"

?ప్రభుత్వం కూడా ప్రాధాన్యత క్రమంలో వీటికి నిధులు విడుదల చేస్తుందని భట్టి విక్రమార్క వివరించారు.

రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

●ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు.హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్--2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్--2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ?38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు.హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్‌ఏఐకి ?626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్--అమరావతి--బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు.వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు...పల్లెలు పరిశుభ్రంగా ఉండాలి..

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.11.

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని అన్న మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేస్తూ... మన పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఈ విషయమై మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అందరు గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలలో అమలు చేస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, స్వచ్ఛ రథం నిర్వహణ, చెత్త సేకరణ, తడి-పొడి చెత్త వేరు చేయడం, గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం తదితర అంశాలపై విస్తృతంగా ఎంపీడీవో ఇమ్రాన్ చర్చించారు. స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి రోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అదే విధంగా డిప్యూటీ ఎంపీడీవోలు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు స్వచ్ఛ రథం నిర్వహణను నిరంతరం పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని ఎంపీడీవో ఇమ్రాన్ సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచవచ్చని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ గ్రామాల లక్ష్యాన్ని సాధించాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవోలు జి.ఎస్.ఎస్.అంజనాదేవి.ఎలీషారావు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ స్వరూప్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ పోలుకొండ బలరాం, సాయి శ్రీను, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఏజేల్ నరసింహారావు, బలగం వెంకటరమణ డి.ఫణిదీప్, పామర్తి దుర్గా నాగమల్లేశ్వరరావు, జగదీష్, సుధారాణి, జగదీష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చింతగూడ శ్రీ లక్ష్మీదేవి ఆలయాన్ని సందర్శించిన ఏసీపి సీఐ ఎస్ఐ

జన సముద్రం న్యూస్; ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్

జూన్ 11 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని చింతగూడ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయాన్ని మంచిర్యాల జిల్లా ఏసిపి ప్రకాష్ లక్షట్ పేట సిఐ రమణమూర్తి జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ ఆలయాన్ని దర్శించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు

ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, అమ్మవారి మహిమ ఆలయ చరిత్ర గురించి పూజారులు వీరికి వివరించారు ఆలయంలోని ఆధ్యాత్మిక వాతావరణం, భక్తుల విశ్వాసం అమ్మవారి పట్ల ప్రజలకున్న అపార భక్తి వారిని ఎంతో ఆకట్టుకున్నాయని వారు పేర్కొన్నారు చింతగూడ గ్రామంలో ఇంతటి పురాతన ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయం ఉండటం గర్వకారణమని ఈ ఊరి ప్రజలు ఎంతో పుణ్యం చేసుకుంటే ఈ గ్రామంలో అమ్మవారు వెలసి ఉంటుందని వారు అన్నారు వారు లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఏసీపి ప్రకాష్ సిఐ రమణమూర్తి ఎస్సై ఉదయ్ కిరణ్ లు మాట్లాడుతూ, ప్రజలు శాంతి, భద్రతలను పాటిస్తూ జీవించాలని, దీనివల్ల మనిషికి మానసిక ప్రశాంతతను అందిస్తుందని తెలిపారు అమ్మవారి ఆలయం వద్ద మద్యం సేవించి ఎవరైనా గొడవలకు పాల్పడితే వెంటనే జన్నారం పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని వారు ఆలయ కమిటీని గ్రామ ప్రజలను కోరారు

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

బీహార్ బస్సు ప్రమాద బాధితులు సురక్షితంగా స్వస్థలాలకు చేరిక

మంత్రి ఆనం ఆదేశాలతో వేగవంతమైన చర్యలు.. స్వస్థలాలకు చేరుకున్న ప్రమాద బాధితులు కష్టకాలంలో ప్రభుత్వ చేయూత.. బీహార్ ప్రమాద బాధితుల సురక్షిత రాక బాధితుల పట్ల మానవతా దృక్పథం.. ప్రత్యేక ఏర్పాట్లతో స్వగ్రామాలకు తరలింపు తక్షణ స్పందనతో ప్రాణాలు దక్కాయి.. ప్రభుత్వ సహాయంపై బాధితుల హర్షం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి ఆనంకు బాధితుల ప్రత్యేక కృతజ్ఞతలు

నెల్లూరు, జూన్ 11 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.

బీహార్ రాష్ట్రంలోని ఔరంగాబాద్ సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన నెల్లూరు జిల్లా బాధితులు సురక్షితంగా స్వస్థలాలకు చేరుకున్నారు.రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో బాధితులను వారి స్వగ్రామాలకు చేర్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ రోజు ఉదయం నెల్లూరు హైవేలోని మెడికవర్ ఆసుపత్రి వద్దకు చేరుకున్న బీహార్ బస్సు నుండి బాధితులను స్థానిక అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులో సంగం, ఆత్మకూరు, రాంపల్లి, దుత్తలూరు తదితర ప్రాంతాలకు తరలించారు.ఇతర ప్రాంతాలకు చెందిన బాధితులను కూడా వారి స్వస్థలాలకు సురక్షితంగా చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.ప్రమాద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అవసరమైన వైద్య సేవలు, సహాయం అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి వైద్య సహాయం, రవాణా సదుపాయాలు కల్పించడం వల్లే తాము ప్రాణాలతో బయటపడ్డామని బాధితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కష్టకాలంలో అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి బాధితులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనకాపల్లి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా షహనాజ్

విజయవాడ, జూన్ 11(జన సముద్రం న్యూస్)

అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సింగంపల్లి అప్పలనాయుడు, నక్కపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నదొడ్డిగళ్ళులో వ్యాయమ వ్యాయమ ఉపాధ్యారాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ షహనాజ్ ని అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శిగా నియమించారు. ఈ నియామక ప్రక్రియ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు శ్రీ బోణి అప్పలనాయుడు,అధ్యక్షులు సూరిరెడ్డి జగన్ మోహన్,విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవిందా నాయుడు,రాష్ట్ర కౌన్సిలర్ రామమూర్తి,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తుంపాలా రమణ,ప్రధాన కార్యదర్శి నక్కా శ్రీనుబాబు, కార్య నిర్వాహక అధ్యక్షులు వెచ్చలపు నాగేశ్వరావు,వారి అధ్వర్యంలో శనివారం ఎన్నికలు జరిగాయి. దీనిలో భాగంగా, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తుంపాల వెంకటరమణ, విజయనగరం జిల్లా కార్యదర్శి బత్తి నాయుడు బాబు తదితరులు పాల్గున్ని ఆమోదం తెలియ జేశారు. ఎన్నికైనొందన, చిన దొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. బాలాజీ ఆంగ్లం ఉపాధ్యాయుడు వై. వెంకటరమణ తదితరు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రెండు వర్గాల మధ్య ఘర్షణ

జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం,
రెంటచింతల మండలం, జూన్ 11;

పాత కేసు రాజీ విషయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ పల్నాడు జిల్లా రెంటచింతల మండలంలోని తుమ్మకోట గ్రామంలో గురువారం జరిగింది. రెండు వర్గాల వారు కర్రలు, గొడ్డళ్ళతో పరస్పరం దాడి చేసుకున్నారు.
ఈ దాడి లో ఇరువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని మాచర్ల ప్రభుత్వాసుపత్రి కి, రెంటచింతల లోని హాస్పిటల్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

ఇలాంటి ఘర్షణలు జరుగకుండా చూడాలి : నవులూరి శివారెడ్డి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం, జూన్ 11;

రెంటచింతల మండలం లోని తుమ్మకోట గ్రామం లో ఇలాంటి ఘటనలు జరగటం చాలా బాధాకరం అని అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ఫ్యాక్షన్ రాజకీయాలను అరికట్టాలని కోరారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడు జిల్లా లో ఇలాంటివి జరగటం వల్ల డెవలప్మెంట్ కి అవరోధం ఏర్పడుతుందని, ఇలాంటివి మళ్లీ జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు.

మలయానూరు గ్రామ చివరన లారీ అదుపు తప్పి బోల్తా



కుందుర్పి మే,11 జనసముద్రం న్యూస్:

మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మలయనూరు గ్రామ శివారులో బుధవారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో సిమెంట్ లారీ అదుపుతప్పి బోల్తాపడింది. తాడిపత్రి నుంచి కర్ణాటకకు వెళ్తున్న సిమెంట్ లోడుతో కూడిన లారీ మలయనూరు గ్రామ చివరన గాజుల వారి పొలం క్రాస్ వద్దకు చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో రోడ్డుపై పల్టీలు కొట్టినట్లు సమాచారం.
ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం గానీ, గాయాలు గానీ జరగకపోవడంతో లారీడ్రైవర్, క్లినర్, ఊపిరి పీల్చుకున్నారు.
లారీ బోల్తాపడటంతో వాహనం కొంత మేర దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.
ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టకరమని స్థానికులు పేర్కొన్నారు.

యార్లగడ్డ ఆదేశాల మేరకు ఆర్వో ప్లాంట్ల ప్రక్షాళన
పలు గ్రామాల్లో ఆర్వో ప్లాంట్ల ఫిల్టర్ల మార్పు

గన్నవరం జనసముద్రం న్యూస్

గన్నవరం : నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆర్వో ప్లాంట్ల ప్రక్షాళనకు నడుం బిగించారు. ఆయన ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీరు అందిస్తున్న ఆర్వో వాటర్ ప్లాంట్ లు పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు నోచుకున్నాయి. తాగునీటిలో నాణ్యత లోపం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున గన్నవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు వాటర్ ప్లాంట్లను తనిఖీలు చేసి ప్రజలకు నిర్దేశిత ప్రమాణాల మేరకు సురక్షిత తగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు 10 రోజుల క్రితం అధికారులు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రంగంలో హుటాహుటిన దిగిన అధికారులు గన్నవరం మండలంలోని 36 ప్రయివేటు, 15 గ్రామపంచాయతీ, ఉంగుటూరు మండలంలోని 22 ప్రయివేటు, 6 పంచాయతీ, బాపులపాడు మండలంలోని 23 ప్రయివేటు, 16 పంచాయతీ, వెరసి మూడు మండలాల్లోని మొత్తం 118 ఆరో ప్లాంట్లో తనిఖీ చేసి ఈ ప్లాంట్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న నీటి నమూనాలు సేకరించి ల్యాబుల్లో నాణ్యత పరీక్షలు చేయించారు. వీటిలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నడుస్తున్న ఉంగుటూరు మండలం నారయ్యఅప్పారావుపేట, వెల్దిపాడు ఆరో ప్లాంట్లు, గన్నవరం, గోపవరం గూడెం, బాపులపాడు మండలం కే. సీతారాంపురం, ఓగిరాల రంగన్నగూడెం గ్రామాల్లోని ఆర్వోప్లాంట్ల ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు నిర్దేశిత ప్రమాణాల మేరకు లేకపోవడంతో ఈ వాటర్ ప్లాంట్లలో యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి ఫిల్టర్లు మార్చి కొత్త ఫిల్టర్లు ఏర్పాటు చేశారు. మూడు మండలాల్లోని ప్రైవేట్ ప్లాంట్ల నిర్వాహకులు ఎమ్మెల్యే తనిఖీలకు ఆదేశించినట్లు తెలిసిన వెంటనే తమ ప్లాంట్లకు మరమ్మతులు నిర్వహించి అన్ని సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం మూడు మండలాల్లోని 118 ఆర్వో ప్లాంట్లలోనూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు నివేదిక అందచేశారు. ప్రతి మూడు నెలలకు ఆర్వో ప్లాంట్లను తనిఖీ చేసి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని యార్లగడ్డ ఆదేశించారు. సురక్షిత తాగునీరు అందించేదుకు చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావ్ కు ప్రజల కృతజ్ఞతలు తెలిపారు.

సర్వోదయ కార్యక్రమాల్లో మహిళా యువత భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలి

- సర్వోదయ జాతీయ అధ్యక్షులు
- అవినాష్ కక్కడే
- జాతీయ ట్రస్టీ షేక్ హుస్సేన్ ల పిలుపు

జనసముద్రం న్యూస్,బెంజ్ సర్కిల్,
విజయవాడ,(విశాఖ బ్యూరో),జూన్12,

వర్కింగ్ కమిటీ సమావేశాలను ఉత్సాహంగా ప్రారంభించారు,,సర్వోదయ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయుడు అధ్యక్షత వహించారు,,
మరియు మరణించిన సర్వోదయ సభ్యులకు నివాళి గా మౌనాన్ని పాటించారు,,రాష్ట్ర సర్వోదయ ప్రధాన కార్యదర్శి దీనబంధు ఇంత వరకు జరిగిన సర్వోదయ కార్యక్రమాల నివేదికను చదివి వినిపించారు,,రాంబాబు నాయుడు సర్వోదయ సభ్యులు ఏ విధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి అనేది వివరించారు,,ప్రజా సమస్యలపై పోరాటం చెయ్యడం వలన సర్వోదయ పట్ల ఒక గుర్తింపు ఉంటుంది అని చెప్పారు,,హాజరయిన సభ్యులు అందరూ పోరాట పటిమను అలవాటు చేసుకోవాలని చెప్పారు,,
ఈ సభకు హాజరైన సభ్యులను ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ నాయకులు అవినాష్ కక్కడే కు హుస్సేనుకు పరిచయం చేశారు రాంబాబు నాయుడు,,విశాఖ జిల్లా సర్వోదయ అధ్యక్షులు డాక్టర్ వెమాలీ త్రినాథ్ జిల్లాలో తాము నిర్వహించిన కార్యక్రమాల్ని భవిష్యత్తులో తాము చేయబోయే కార్యక్రమాలు నీ వివరించారు,,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నాయుడు తమ జిల్లా పరిస్థితిని చేయబోయే కార్యక్రమాలను హిందీ లో వివరించారు,,,,నెల్లూరు జిల్లా నాయకులు సర్వోదయ కార్యక్రమాల్లో ప్రజలు పోలీసులా భాస్వామ్యం తో నిర్వహిస్తున్నాం అని చెప్పారు,,
చిత్తూరు జిల్లా నుంచి రమేష్ కుమార్ తమ జిల్లా నివేదికను చెప్పారు,,చిత్తూరు జిల్లా సర్వోదయ కమిటీని ప్రారంభించి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని చెప్పారు,, గాంధీ జయంతి రోజున పేదలకు పళ్ళు పంచడం జరిగిందని చెప్పారు,,
తూర్పు గోదావరి జిల్లా నుంచి సర్వోదయ జిల్లా కార్యదర్శి కలపాల శేషు తమ జిల్లా నివేదికను చెప్పారు,,రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తాము కార్యక్రమములు నిర్వహిస్తున్నామని చెప్పారు,,తాము ఆర్థికంగా కొద్దిగా ఇబ్బందుల్లో ఉన్నామని చెప్పారు,,కాకినాడ జిల్లా నుంచి ధర్మారావు హాజరయ్యారు,,ఎన్టీఆర్ జిల్లానుంచి నెట్టిమీ శ్రీనివాసరావు తమ జిల్లా లో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు,,ఇబ్రహీం పట్నం నుంచి విజయవాడ కు వొచ్చే భారీ వాహనాల రాకపోకాల వలన వెలువడే కాలుష్య ధూళి పై తాము పోరాటం చేస్తున్నాం అని చెప్పారు,,,కృష్ణ జిల్లా ప్రెసిడెంట్ కాళి తాము నిర్వహించే కార్యక్రమాలను వివరించారు,,
తాము రెండు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు,,అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జిల్లా కమిటీలకు కొన్ని సూచనలు సలహాలను అందించారు,,మీ జిల్లాల నిర్వహించే కార్యక్రమం లను సోషల్ మీడియా ద్వారా రాష్ట్ర కమిటీకి తెలియపరిచరు,,,సహాయ కార్యదర్శి ప్రదీప్ దాస్ మాట్లాడారు,,అందరూ రాష్ట్ర అధ్యక్ష లకు సహకరించాలని కోరారు,,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అందరూ కలసికట్టుగా పని చేయాలి అని చెప్పారు,,అప్పట్లో ఆచార్య వినోభ భావే దేశవ్యాప్తంగా ఉదారంగా భూదాన్ భూములను సేకరించారు,,అని చెప్పారు,,
కానీ ఈ రోజున భూదాన్ భూములను అన్యాక్రాంతం చేసుకుంటున్నారని చెప్పారు అధ్యక్షులు రాంబాబు నాయుడు చెప్పారు,,
అనంతరం సర్వోదయ జాతీయ కార్యదర్శి అవినాష్ కక్కడే సభను ఉద్దేశించి మాట్లాడారు,,గాంధీ సిద్ధాంతాలను ఆచార్య వినోభబ్వే వ్యాప్తి చేస్తూ దేశ వ్యాప్తంగా భూములను సేకరించడం జరిగింది అని అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో పోచంపల్లి లో కూడా భూములను సేకరించడం జరిగినది అని చెప్పేరూ,సర్వోదయ సభ్యులు యువతను మహిలలను సమీకరించుకుంటూ కార్యక్రమాలను చేయాలని చెప్పారు,, మహిళలతో యువత తో కమిటీలను ఏర్పాటు చేయాలని యువతే మన దేశానికి భవిష్యత్తు అని చెప్పారు,,రాజ్యాంగం అందరికీ సమానం గా హక్కులను కల్పించింది అని చెప్పారు,,ప్రతి ఒక్క భారతీయుడు ఆ హక్కులను పరిరక్షించి ఉత్తమ పౌరులుగా ఉండాలీ అని చెప్పారు,,మనం మత విశ్వాసాలను మన ఇంటిలో మాత్రమే ఆచరించాలి అని చెప్పారు,,బయట మాత్రం మన అందరం భారతీయులం అనే భావంతో ఉండాలి అని చెప్పారు,,
అనంతరం సర్వోదయ ట్రస్టీ ఆంధ్రా తెలంగాణ ఇంచార్జి నాయకులు హుసేన్ సభను ఉద్దేశించి మాట్లాడరూ,,నరేంద్ర మోడీ పాలన పుణ్యవ అని దేశంలో టీ 20రూపాయలు అయిపోయిందని చెప్పారు,,ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉండేటప్పుడు సర్వోదయ ఉద్యమం బలంగా ఉండేదని చెప్పారు,,,మళ్ళీ అదేస్థాయిలో ఆంధ్రప్రదేశ్ లో సర్వోదయ ఉద్యమం అభివృద్ధి చెందాలి అని చెప్పారు,,నాగపూర్ లో జరిగే మాహసభల్లో ఇక్కడికి వొచ్చిన సభ్యులు అందరూ పాల్గొనాలి అని చెప్పారు,,సర్వోదయ రాష్ట్ర కార్యదర్శి దీన బందు అవినాష్ కక్కడే, హుస్సేన్ చెప్పిన విషయాలను తెలుగులో అనువాదించి వివరించారు,,
ప్రతి ఒక్కరు ఖాదీ దుస్తులను ధరించాలి అని కోరారు,,అలాగే ఈ కార్యక్రమం లో సర్వోదయ రాష్ట్ర మహిళా నాయకులు దత్త మణి లత గార్లు తాము పర్యావరణ పరిరక్షణ కొరకు తాము రూపొందించిన క్లాత్ బ్యాగులను ప్రదర్శించారు,,,
ఈ కార్యక్రమామూలో రాష్ట్ర కమిటీ సర్వోదయ నాయకులు జిల్లా నాయకులు మరియు సర్వోదయ మహిళ అధ్యక్షురాలు దత్తా మణి ,,సర్వోదయ మహిళ ఉపాధ్యాక్షరాలు లతా, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు లలిత,కృష్ణ జిల్లా నాయకురాలు జ్యోతిర్మయి,తదితరులు పాల్గొన్నారు,,,

దాన్యం (సోలు) విత్తనాల పంపిణీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు:
జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి

అనంతగిరి జనసముద్రం న్యూస్:12

అనంతగిరి మండలం, ఎగువశోభ పంచాయతీ: రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా ఎగువశోభ పంచాయతీ పరిధిలో రైతులకు దాన్యం (సోలు) విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి పాల్గొని రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, వ్యవసాయం దేశానికి వెన్నెముక అని, రైతు అభివృద్ధి చెందితేనే గ్రామాలు, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా పంట దిగుబడులు పెరిగి ఆర్థికంగా బలోపేతం కావడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు.
అగ్రికల్చర్ అసిస్టెంట్ అరుణ్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సరైన సమయంలో విత్తనాలు అందించడం వల్ల రైతులు సాగు పనులను సకాలంలో ప్రారంభించగలరని చెప్పారు. పంటల ఎంపిక, సాగు విధానాలు, ఎరువుల వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పాంగి రవీంద్ర మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇటువంటి కార్యక్రమాలుఉపయోగపడతాయనిఅభిప్రాయపడ్డారు.
ఎగువశోభ మాజీ సర్పంచ్ సింహాద్రి మాట్లాడుతూ, రైతులకు అవసరమైన సమయంలో విత్తనాలు అందించడం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు మరింత చొరవ చూపాలని కోరారు.
ఎగువశోభ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు మట్టం శ్యామ్ మాట్లాడుతూ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. రైతులకు అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు తాము కృషి చేస్తామని తెలిపారు.
విత్తనాలు అందుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, సాగు సీజన్ ప్రారంభానికి ముందే నాణ్యమైన విత్తనాలు అందించడం వల్ల తమకు ఎంతో ఉపయోగమైందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, పంచాయతీ ప్రజలు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేస్తే వ్యవసాయ రంగం మరింత అభివృద్ధిచెందుతుందనిపలువురు అభిప్రాయపడ్డారు.

క్రీడలతో శారీరిక,మానసిక ఉల్లాసం – తెదేపా నియోజకవర్గ యువనాయకులు చమర్తి లోకేష్ రాజు

ఒంటిమిట్ట మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన – చమర్తి లోకేష్ రాజు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 11:

క్రీడలు శారీరిక దృఢత్వంతో పాటు,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని టిడిపినియోజకవర్గ యువ నాయకులు చమర్తి లోకేష్ రాజు . పేర్కొన్నారు.
గురువారం ఒంటిమిట్ట మండలం నందు పర్యటిస్తూ స్థానిక జెఎంఆర్ మెగా యూత్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై శ్రీనివాసులు తో కలిసి చమర్తి లోకేష్ రాజు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచేక్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని చమర్తి లోకేష్ రాజు తెలియజేసారు..
అదేవిధంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని చమర్తి లోకేష్ రాజు తెలియజేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.
అంతకుముందు టోర్నమెంట్ ను ప్రారంభించి సరదాగా కాసేపు క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను చమర్తి లోకేష్ రాజు అబ్బురపరిచారు.
ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ ముఖ్య నాయకులు ఎంపీటీసీ సుంకేసుల భాష క్లస్టర్ ఇంచార్జి తుమ్మలగుంట్ల ఈశ్వరయ్య ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ టిడిపి నాయకులు బొబ్బిలి రాయుడు బాల మునయ్య కట్టాసుబ్బరాయుడు నరసింహయువత/టోర్నమెంట్ ఆర్గనైజర్లు /క్రీడాకారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు మెయిల్ క్రిష్ణారెడ్డి కృషి...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి. సుబ్రమణ్యం. జూన్.11.

సమాజంలో పేదరిక నిర్మూలనకు మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధా రెడ్డి దంపతులు కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధులు బి.చింతయ్య, పి.రఘురాం కొనియాడారు. పీ4లో భాగంగా మెయిల్ క్రిష్ణారెడ్డి ఆర్థిక సహాయంతో గుడ్లవల్లేరు మండలం గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన సేలం వెంకటేశ్వరమ్మకు ఏపీ ఎమ్మెస్ ఆధ్వర్యంలో అల్యూమినియం సామాన్ల వ్యాపారంకు గాను రూ.77వేలను అందించి జీవనోపాధిని కల్పించారు.

ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు సచివాల యం వెల్ఫేర్ అసిస్టెంట్ ఎండూరి జ్యోతి, జయరాం, సాయి, రంగారావు, బంగారు మిత్ర కాగిత వరలక్ష్మి పాల్గొన్నారు. పీ4 ప్రాజెక్టులో భాగంగా మెయిల్ కంపెనీ

సహకారంతో సింగలూరు గ్రామంలో తుమ్మలచెర్ల శ్రీహరి రూ.72వేల విలువ గల ఐస్ క్రీమ్ బండితో పాటు ఫ్రిజ్ అందయడం జరిగింది. గ్రామ కార్యదర్శి సుధారాణి, టీఓటీ రోహిణి, స్వరూప, అడుసుమిల్లి రాము, బంగారు మిత్ర రాజలక్ష్మి పాల్గొనడం జరిగింది. శేరీ దగ్గుమిల్లి గ్రామంలో లబ్ధిదారుడు కొండవీటి బాలయ్యకు రూ.70వేల విలువైన పాడి గేదెల యూనిట్ జీవనోపాధిగా అందజేయబడింది. ఈ కార్యక్రమంలో టీఓటీ కరుణ, మాజీ సర్పంచ్ జన్ను లక్ష్మిరాణి, బంగారు మిత్ర భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆయా బంగారు

కుటుంబాల్లో ఆనంద క్షణాలుగా వెల్లువెత్తాయి. ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడేందుకు మెయిల్ క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవలను లబ్ధిదారులతో పాటు స్థానికులు కొనియాడారు.

చంపియన్ ఫార్మర్లు అందరు బ్రాండ్ అంబాసిడర్ లు గా వ్యవహరించాలి

- జిల్లాలలో మొత్తం సుమారుగా 700 గ్రామాలకు సంబంధించి 7 వేలమంది చాంపియన్ ఫార్మర్లు గా ఎదగాలి.
- మార్కెట్ డిమాండ్ ను బట్టి రైతులు పంటలు పండించి మంచి రాబడులు పొందాలి.: కలెక్టర్ హిమాన్ను శుక్లా.

నెల్లూరు, జూన్ 11, జన సముద్రం జిల్లా ప్రతినిధి

రైతులు తాము పండించే పంటలను మార్కెట్లో ఉన్న డిమాండును బట్టి మార్పు చేసుకొని పంటలు పండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా అన్నారు.

గురువారం స్థానిక యన్.జి రంగా వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో వ్యవసాయ మరియు అనుబంద శాఖల ఆద్వర్యములో చాంపియన్ ఫార్మర్స్ తో "కిసాన్ గోష్టి " కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చాంపియన్ ఫార్మర్ కనీసం 10 మందిగి స్ఫూర్తి దాయకం కావాలని తద్వారా జిల్లాలో 7 వేల మంది చాంపియన్ ఫార్మర్లు గా తయారు కావలసిన అవసరం ఉందన్నారు. రైతులు మార్కెట్ డిమాండ్ ఆధారిత పంటల వైపు మొగ్గు చూపి తగిన రాబడి పొందాలని సూచించారు. చాంపియన్ ఫార్మర్లు వారి తోటి వారికి స్ఫూర్తి దాయకం కావాలని పిలుపినిచ్చారు. తాను జిల్లా కలెక్టర్ గా గత సెప్టెంబర్ మాసంలో వచ్చాని ఇక్కడి పరిస్థితులు ఆకళింపు చేసుకొని చాంపియన్ ఫార్మర్ లను తీసుకు రావడం జరిగిందన్నారు. మార్పు అనేడి ఇప్పటికిప్పుడు రాదనీ, దానికి మరికొంత కాలం పడుతుందన్నారు. తానూ అనేక దేశాలు తిరిగానని ఆమ్జూర్ డాం చూసినప్పుడు ఆక్కడి వ్యవసాయ పద్ధతులను చూడడం జరిగిందన్నారు. సుమారు వంద ఏకరాలను ఇద్దరు మానిటర్ చేస్తున్నారని కేవలం ఆటో మేటిక్ మరియు సాంకేతికతతో అది సాధ్యం అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరుగుతూ ఉంటాయన్నారు. అర్బనైజేషన్ వల్ల కొంత మేర అసౌకర్యం కలుగుతున్నదని అభిప్రాయ పడ్డారు. చాంపియన్ ఫార్మర్ లు విజయాలు సాధిస్తే ఆ విజయం వారిదని అదే నష్టం వాటిల్లితే ఆ నష్టం తాము భరిస్తానని ఆయన తెలిపారు. మర్పులు, సాంకేతికతను రైతులు అలవరచుకోవాలని సూచించారు. రైతులు సమయానుకూలంగామారవలసినఅవసరంఉన్నదన్నారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ మరియు పశు సంవర్ధక శాఖ కు సంబంధించి పలువురు చాంపియన్ ఫార్మర్ లు కృష్ణా రెడ్డి,వెంకట రత్న కుమారి,చిరంజీవి,లక్ష్మయ్య, పెంచలమ్మ,లక్ష్మి కుమారి, కాంతా రావు, యుగంధర రెడ్డి, ప్రభాకర రెడ్డి, మల్లిఖార్జున, శ్రీనివాసుల రెడ్డి, సాన కృష్ణా రెడ్డి, శంతన్ రెడ్డి,బుడ్డా కృష్ణా రెడ్డి, జస్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొని వారి వారి అభిప్రాయాలను విలిబుచ్చారు.

ఈ కార్యక్రమములో వ్యవశాయ శాఖ అధికారి సత్వవాణి,ఉద్యాన వన శాఖ అధికారి సుబ్బారెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్ , మైక్రో ఇరిగిషన్ అధికారి పద్మ, వివధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల లో సీనియర్ సిటిజన్స్ కు ఉచిత దర్శనం శుభ పరిణామం : నవులూరి శివారెడ్డి

నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.



65 సంవత్సరాలు వయస్సు దాటిన వృద్ధులకు తిరుమల లో ఉచిత దర్శనం ఏర్పాటు చేయటం మంచి శుభ పరిణామం అని అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి అన్నారు. ఇలాంటి ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వానికి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, సౌకర్యవంతంగా ఆ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకొనే అవకాశం కలుగుతుందన్నారు.

జిల్లాలో సోర్స్ కనెక్టివిటీ, చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

జనసముద్రం న్యూస్, మదనపల్లి జూన్ 11:

జిల్లాలో సోర్స్ కనెక్టివిటీ, చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.

అన్నమయ్య జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు సోర్స్ కనెక్టివిటీ కల్పించడం, నీటి వనరుల పునరుద్ధరణ, చెరువుల అనుసంధానం మరియు బ్రీచ్ అయిన నీటి వనరుల పునరుద్ధరణ అంశాలపై గురువారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన వాసర్ ల్యాబ్స్ నిపుణులు సమర్పించిన నివేదికలు, మ్యాపుల ఆధారంగా జిల్లాలో భవిష్యత్ కార్యాచరణను రూపొందించడంపై విస్తృతంగా చర్చించారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సోర్స్ కనెక్టివిటీకి ఉన్న అవకాశాలను మ్యాపుల ద్వారా ఇరిగేషన్ అధికారులు కలెక్టర్కు వివరించారు. ముఖ్యంగా సోమల, కలికిరి, పెద్దమండ్యం మరియు ఇతర మండలాల్లో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు సమీప జలవనరుల ద్వారా అనుసంధానం కల్పించగల ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు.

జిల్లాలో బ్రీచ్ అయిన చెరువులు, నీటి వనరులను పునరుద్ధరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎక్కడెక్కడ సోర్స్ కనెక్టివిటీ అవసరమో గుర్తించి, ఆయా పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

అందుబాటులో ఉన్న వివిధ నిధుల ద్వారా అత్యవసర పనులకు ఆమోదం తెలుపుతూ, పనులను త్వరితగతిన ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు వ్యవసాయానికి స్థిరమైన నీటి వనరులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకట్రామయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గొల్లపల్లి జంట చెరువుల అభివృద్ధి పనులపై తప్పుడు కథనాలను ఖండిస్తున్నాంటీడీపీ నాయకులు

గన్నవరం జనసముద్రం న్యూస్:జూన్.11

గన్నవరం మండలం , గొల్లపల్లి గ్రామ పరిధిలోని జంట చెరువుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై 'విశాలాంధ్ర' పత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా నిరాధారమైనదని, ఇది వాస్తవ విరుద్ధమని స్థానిక ప్రజాప్రతినిధులు మరియు టీడీపీ నాయకులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాజకీయ లబ్ధి కోసమే, ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య కథనాలతో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు.

ఈ సందర్భంగా పలువురు స్థానికులు ఈ ఘటనపై వాస్తవాలను మాట్లాడుతున్నారని విమాశ్రించారు.

టీడీపీ నాయకులు పనగాని వేణు మాట్లాడుతూ, "ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుఆధ్వర్యంలోనే, కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలో గ్రామంలో రూ. 75 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనను పూర్తి చేశాం. గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, అది కళ్లకు కనిపించలేదా?" అని రంగారావును సూటిగా ప్రశ్నించారు. గ్రామ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు మాట్లాడుతూ, "గతంలో 'నీరు-చెట్టు' కార్యక్రమం ద్వారా చేపట్టిన పనుల వల్లే నేడు చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. ఆనాటి పటిష్టమైన ప్రణాళికలే నేడు ప్రజలకు మేలు చేస్తున్నాయి" అని గుర్తుచేశారు.

ఇక్కడ ఎలాంటి అక్రమ మట్టి తవ్వకాలు జరగడం లేదు. స్థానిక రైతుల సాగునీటి అవసరాల కోసం, చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి చేపట్టిన పూడికతీత పనులు మాత్రమే చట్టబద్ధంగా కొనసాగుతున్నాయి. గతంలో జరిగిన దుర్ఘటనలను దృష్టిలో ఉంచుకుని, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ఎలాంటి లోతైన గుంతలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాము.

ఈ పనులన్నీ అధికారుల పూర్తి పర్యవేక్షణలో, పారదర్శకంగా మరియు పర్యావరణ నియమాలకు అనుగుణంగా జరుగుతున్నాయి.

అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు అనుమానాలు కలిగించేలా, స్వార్థ రాజకీయాల కోసం తప్పుడు ప్రచారం చేయడం తగదు. గ్రామ ప్రజలు మరియు రైతులు ఇలాంటి నిరాధారమైన ఆరోపణలను నమ్మవద్దని, గ్రామ ప్రగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నాం.

నిరాధారమైన ఆరోపణలు చేసే వ్యక్తులు, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కాకుండా అడ్డుపడుతున్నారని ప్రజలు గమనించాలని సూచిస్తున్నాం.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:

పలాగని వేణు, మాజీ వైస్ సర్పంచ్ సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు పలాగని వెంకయ్య, పలాగని కొండలరావు, అంకేం చిన్న పంగిడియ్య, దాసరి విజయరావు, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి సతీష్, పాలకేంద్రం పలాగని నాగేశ్వరావు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 15 నుండి 27 వరకు జరుగనున్న ఉచిత ధార్మిక పరిష్కారాల శిబిరం పాల్గొననున్న శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ మరియు శ్రీ నాగభూషణ శాస్త్రి గారి శిష్య బృందం

జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూన్ 11 ;

ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి వల్ల మానవులు ఎన్నో రకాల శారీరక, మానసిక అనారోగ్యాలతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని మనకు తెలిసిందే. మరి ఈ సమస్యలకు ఒక అద్భుతమైన పరిష్కారాలను అందిస్తుంది శ్రీ ధాత్రే నమః ట్రస్ట్. దివంగత ప్రముఖ విద్యావేత్త, వై.ఆర్.యస్ హైస్కూల్ (పల్నాడు జిల్లా, రెంటచింతల గ్రామం) హెడ్‌మాస్టర్ కీ.శే. శ్రీ నాగభూషణ శాస్త్రి ఆశయాల స్ఫూర్తితో, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ సహకారంతో జూన్ 15 నుండి 27 వ తారీఖు వరకు ఉచిత ధార్మిక పరిష్కారాల శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

నాగభూషణ శాస్త్రి కుమారుడు మరియు బ్రహ్మచారి అయిన డాక్టర్ బ్రహ్మశ్రీ కంభంపాటి చెన్నకేశవ శాస్త్రి సుదీర్ఘకాలం పాటు వేదాధ్యయనము, చేశారు. వేదమంత్రాలలో నిగూఢంగా నిక్షిప్తమై ఉన్న విషయాల ద్వారా మానవాళి ఎదుర్కొంటున్న అనేక రకాల రుగ్మతలకు వైదిక ధార్మిక పద్ధతులలో అద్భుతమైన పరిష్కారాలను ఆయన కనుగొన్నారు. ఈ శిబిరంలో దాదాపు 80 రకాల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలకు ఉచితంగా ధార్మిక పరిష్కారాలు చూపించబడతాయి.

ముఖ్యమైన వివరాలు

తేదీలు: జూన్ 15 (సోమవారం) నుండి జూన్ 27 (శనివారం) వరకు.

స్థలం: శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం, పాలువాయి జంక్షన్.

శిబిరం సమయం : ప్రతిరోజు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు.

గమనిక - పేర్లు నమోదు

శిబిరం ప్రారంభ రోజైన 15-06-2026 (సోమవారం) ఉదయం 9:00 గంటలకు ప్రారంభోత్సవం మరియు పేర్లు నమోదు కార్యక్రమం ఉంటుంది. కావున లబ్ధిదారులు మొదటి రోజే తమ పేర్లు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత రోజుల నుండి ఉదయం 8 గంటలకే శిబిరం ప్రారంభమవుతుంది.

గ్రామ ప్రజలకు నిర్వాహకుల పిలుపు: ఇది పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతున్న సేవా శిబిరం. కావున పాలువాయి జంక్షన్ మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ఉండే ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, మీకున్న దీర్ఘకాలిక రుగ్మతల బాధల నుండి విముక్తి పొందాలని శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ మరియు శ్రీ నాగభూషణశాస్త్రి శిష్య బృందం భక్తితో ప్రజలను కోరుతోంది. మరిన్ని వివరాలకు.. శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ మరియు నాగభూషణశాస్త్రి శిష్య బృందం, పాలువాయి జంక్షన్. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్.. యర్రెద్దు ప్రసాద రెడ్డి - 90144 10447, గుండా రామమూర్తి - 99891 57109.

ఆర్.ఎం.పి వైద్యశాలలను తనిఖీ చేసిన డాక్టర్ భావన

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 11:

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి డాక్టర్ నాగరాజు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ఆర్.ఎం.పి మరియు ప్రైవేట్ వైద్యాశాలల గుర్తింపు మరియు వారి చికిత్సా విధానాల తనిఖీ లొ భాగంగా గురువారం ఒంటిమిట్ట ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆర్.ఎం.పి వైద్యశాలలను ఒంటిమిట్ట ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి భావన తనిఖీ చేసి నివేదికను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారికి సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు భాస్కర్ రెడ్డి,సుజాతమగఆరోగ్యకార్యకర్త వెంకటసుబ్బయ్య,స్త్రీ ఆరోగ్య కార్యకర్త నాగభూషణమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.